# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

హైదరాబాద్: సంపుటి : 01, సంచిక : 181, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) మంగళవారం - 10 - సెప్టెంబర్ - 2024


### అమెరికాలోని డాలస్ లో
## రాహుల్ పై ప్రశంసలు

రాహుల్ గాంధీ 'పప్పు' కాదు శామ్ పిట్రోడా

ఉన్నత విద్యావంతుడు, దార్శనికుడంటూ పొగడ్త

కొన్నిసార్లు ఆయనను అర్థం చేసుకోవడం కష్టమని వెల్లడి



2

### జగన్ పాస్‌పోర్ట్ కేసులో
## తీర్పును రిజర్వ్ చేసిన ఏపీ హైకోర్టు

రేపు తీర్పును వెలువరించనున్న ఏపీ హైకోర్టు

జనరల్ పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్న జగన్

ఇరువైపుల సుదీర్ఘ వాదనలు విన్న హైకోర్టు



### ముగిసిన పారాలింపిక్స్ పోటీలు..
## కొత్త చరిత్ర లిఖించిన భారత అథ్లెట్లు..!

ఘనంగా పారిస్ పారాలింపిక్స్ ముగింపు వేడుకలు

భారత పతాకధారులుగా ఆర్చర్ హర్విందర్ సింగ్, అథ్లెట్ ప్రీతి పాల్



2

## 4 వారాల్లోగా నిర్ణయం తీసుకోండి..




2లో

పార్టీ మారిన ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు షాక్

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు కీలక తీర్పు

అనర్హత పిటిషన్లపై విచారణ షెడ్యూల్ విడుదల చేయాలంటూ స్పీకర్ కు ఆదేశాలు

అప్పటికీ షెడ్యూల్ విడుదల చేయకుంటే సుమోటోగా మళ్లీ విచారిస్తామని హెచ్చరిక

### ఐఐహెచ్‌టీని ప్రారంభించిన
# సీఎం రేవంత్ రెడ్డి

- ఐఐహెచ్‌టీని కావాలనగానే ప్రధాని సానుకూలంగా స్పందించారన్న సీఎం
- కొండా లక్ష్మణ్ బాపూజీ పదవులను, ఆస్తులను వదులుకున్నారన్న రేవంత్ రెడ్డి
- కొంతమంది మాత్రం కలెక్షన్లు, సెలక్షన్ల కోసం రాజీనామా చేశారని విమర్శలు
- నేతన్నకు చేయూత పథకం కింద 36,133 మంది లబ్ధిదారులకు రూ.290 కోట్ల నిధులను విడుదల



హైదరాబాద్: ఐఐహెచ్‌టీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ)ని ఏర్పాటు చేయాలని కోరగానే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి మంజూరు చేశారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించారు. నాంపల్లి తెలుగు అకాడమీలో ఐఐహెచ్‌టీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఐఐహెచ్‌టీని ముఖ్యమంత్రి వర్చువల్‌గా ప్రారంభించారు. అలాగే అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువ నీడను ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ కోసం బాపూజీ తన స్థలం కూడా ఇచ్చారన్నారు. మిగతా..2లో

### రాహుల్ గాంధీ వైఖరి చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది



2లో

- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్న కేటీఆర్
- పార్టీ ఫిరాయింపులు జరిగిన అన్ని చోట్ల ఉప ఎన్నికలు వస్తాయని వ్యాఖ్య
- దానం, కడియం, తెల్లం పదవులు ఊడటం ఖాయమన్న కేటీఆర్

### బంగాళాఖాతంలో
## తీవ్ర వాయుగుండం..

- బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం..
- ఒడిశాలోని పూరి వద్ద తీరం దాటే అవకాశం
- గంటకు 10 కి.మీ. వేగంతో కదులుతోందన్న ఐఎండీ
- తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్ష సూచన




హైదరాబాద్/అమరావతి: బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం సోమవారం మధ్యాహ్నానికి తీవ్ర వాయుగుండంగా మారిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో పెనుగాలులు వీస్తున్నాయని చెప్పారు. ఒడిశాలోని పూరి తీరానికి మిగతా..2లో

### ముంపు సమస్య నుంచి వారిని కాపాడేందుకు
## శాశ్వత పరిష్కారం చూపిస్తాం

- స్థానికంగా బోటులో ప్రయాణించి వెళ్లి మరీ వరద బాధితుల్ని కలుసుకున్నారు
- ఏలేరు రిజర్వాయర్ ముంపు ప్రాంతాలలో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలి
- గత ప్రభుత్వం జగనన్న కాలనీలు పేరుతో చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారు



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్నారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో వరద పరిస్థితిపై సమీక్ష నిర్వహించిన పవన్ కల్యాణ్.. ఆ తర్వాత పిఠాపురం వెళ్లారు. కాకినాడ జిల్లాలోని ఏలేరు రిజర్వాయర్ వరద ప్రాంతాల్లో పర్యటించారు. పిఠాపురం నియోజక వర్గం గొల్లప్రోలులోని జగనన్న కాలనీలో పర్యటించారు. స్థానికంగా బోటులో ప్రయాణించి వెళ్లి మరీ వరద బాధితుల్ని కలుసుకున్నారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ముంపు సమస్య నుంచి వారిని కాపాడేందుకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. ఏలేరు రిజర్వాయర్ ముంపు ప్రాంతాలలో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు పవన్ సూచించారు. మిగతా..2లో

### ప్రకాశం బ్యారేజీకి మళ్లీ భారీగా వరద నీరు.. 70 గేట్ల ఎత్తివేత!



2లో

- ఎగువ ప్రాంతాల నుంచి బ్యారేజీకి 4.50 లక్షల క్యూసెక్కుల వరదనీరు
- బ్యారేజ్ 70 గేట్లు ఎత్తి నీటిని సముద్రంలోకి వదిలిన అధికారులు
- మున్నేరు, పులిచింతల, కట్టలేరు నుంచి బ్యారేజీకి భారీగా వరదనీరు

### 'వైద్యురాలి తల్లిదండ్రులకు
## లంచం ఇవ్వలేదు'..



2లో

"బెంగాల్ ప్రభుత్వాన్ని అపనిందలపాలు చేసే ప్రయత్నం జరుగుతోంది

ఒక నిండు జీవితాన్ని డబ్బు ఎప్పటికీ భర్తీ చేయలేదు

ఆరోపణలను తోసిపుచ్చిన దీదీ..!

తమ ప్రభుత్వంపై అపనిందలు వేసే ప్రయత్నమంటూ మండిపడ్డారు

# మంత్రుల మధ్య కోఆర్డినేషన్ మిస్..

## సీఎం ఫైర్..!!


- మంత్రుల మధ్య కోఆర్డినేషన్ మిస్..
- వరద బాధితులకు తప్పని బాధలు..
- చంద్రబాబుతో పాటు.. మరో నలుగేరే చేతులెత్తేసిన మరో 24 మంది మంత్రులు
- ప్రచారం ఊపందుకుంది.

భారీ విపత్తు సంభవించినప్పుడు అందరూ కలిసి పనిచెయ్యాల్సిందిపోయి..సమన్వయం లేకపోతే ఎలా అని సీఎం చంద్రబాబు ఫైర్ అయ్యారట..మంత్రుల పనితీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని సీఎం అన్నారట..సోషల్ మీడియాలో సైతం వీరి సంభాషణ వైరల్ గా మారింది..



అమరావతి :మంత్రుల పనితీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని సీఎం అన్నారట.. సోషల్ మీడియాలో సైతం వీరి సంభాషణ వైరల్ గా మారింది..విజయవాడలో వరద ముంపు ప్రాంతం అతలా కుతలం అయ్యింది. ఒక్కడే ఒక్కడు అన్న రీతిలో చంద్రబాబు నాయుడు వయసస్సును మించి బాద్యతగా చేయడం వల్లే కూటమికి హారర్ఘుం తగ్గింది.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే..అచ్యుతాపురం ఘటన జరిగింది..అక్కడ పదుల సంఖ్యలో కార్మికులు ప్రాణాలు కోల్పోయారు.. మిగతా..2లో

### యాగి తుఫాన్ చైనాను
## హడలెత్తించింది



- హఠాత్తుగా కుప్పకూలిన బ్రిడ్జి.. కొట్టుకుపోయిన కార్లు, బైక్‌లు, ట్రక్కులు..
- అత్యంత ప్రమాదకర స్థాయిలో తుఫాన్ బీభత్సం
- 234 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచడంతో మనుషులు, కార్లు కొట్టుకుపోయాయి.ఆస్తులు

## ముగిసిన పారాలింపిక్స్ పోటీలు..
# కొత్త చరిత్ర లిఖించిన భారత అథ్లెట్లు..!

ఢిల్లీ: పారిస్ వేదికగా ఆగస్టు 28 నుంచి ప్రారంభమైన పారాలింపిక్స్ క్రీడలు ఆదివారంతో ముగిశాయి. ఈ వేడుకల్లో భారత పతాకధారులుగా ఆర్చర్ హర్వీందర్ సింగ్, అథ్లెట్ ప్రీతి పాల్‌లు వ్యవహరించారు. ఇక ఈ క్రీడల్లో ఈసారి భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శనతో అదరగొట్టారు. ఏకంగా 29 పతకాలు కొల్లగొట్టి సత్తా చాటారు. ఇందులో 7 స్వర్ణాలు, 9 రజతాలు, 13 కాంస్య పతకాలు ఉన్నాయి. ఈసారి 25 మెడల్స్ లక్ష్యంగా పెట్టుకుని బరిలోకి దిగిన భారత్ 4 పతకాలు అధికంగా సాధించడం విశేషం. అలాగే గత టోక్యో ఒలిపింక్స్ కంటే ఈసారి 10 మెడల్స్ ఎక్కువ రావడం గమనార్హం. దీంతో ఈసారి భారత్ టాప్-20లో చోటు దక్కించుకుంది. 29 పతకాలు సాధించిన ఇండియా 18వ స్థానంలో నిలిచింది. ఇక చైనా అగ్రస్థానం కైవసం చేసుకుంది. ఆ తర్వాత టాప్-5లో బ్రిటన్, అమెరికా, నెదర్లాండ్స్, బ్రెజిల్ నిలిచాయి. ఘనంగా జరిగిన ఈ ముగింపు వేడుకల్లో ఫ్రెంచ్ మ్యూజీషియన్లు, గ్రామీ అవార్డ్ విన్నర్ అండర్సన్ పాక్‌ల ప్రదర్శనతో స్టేడ్ డి స్టేడియం హోరెత్తింది.

## అమెరికాలోని డాలస్ లో
# రాహుల్ పై ప్రశంసలు

అమెరికా: కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఆ పార్టీ నేత శామ్ పిట్రోడా ప్రశంసల జల్లు కురిపించారు. ఆయనను కొందరు ఎగతాళి చేస్తున్నట్టుగా ఆయనేమీ 'పప్పు' కాదని, ఉన్నత విద్యావంతుడని వివరించారు. అమెరికాలోని డాలస్ లో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ శామ్ పిట్రోడా పాల్గొని మాట్లాడారు. రాహుల్ గాంధీ ఉన్నత విద్యావంతుడు, చదువరి, లోతైన ఆలోచనాపరుడని పిట్రోడా చెప్పారు. రాహుల్ ఆలోచనల లోతును ఒక్కోసారి అర్థం చేసుకోలేమని వివరించారు. ఏ అంశంపైనైనా లోతుగా ఆలోచించే వ్యూహకర్త, రాహుల్ ను అర్థం చేసుకోవడం అంత సులభం కాదన్నారు. అయితే, ఆయనపై బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని, కోట్లు కుమ్మరించి మరీ రాహుల్ ను కించపరుస్తోందని శామ్ పిట్రోడా మండిపడ్డారు. కాగా, రాహుల్ గాంధీ అమెరికాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆదివారం టెక్సాస్ లోని డాలస్ విమానాశ్రయానికి చేరుకున్న రాహుల్ కు ఎన్ఆర్ఐలు ఘనంగా స్వాగతించారు.

## 4 వారాల్లోగా
## నిర్ణయం తీసుకోండి..

హైదరాబాద్: బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు ఎదురుదెబ్బ తగిలింది. అనర్హతపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ సెక్రెటరీకి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అనర్హత పిటిషన్లను స్పీకర్ ముందుంచాలని స్పష్టం చేసింది. నాలుగు వారాల్లోగా స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించింది. గడువులోపు ఎలాంటి నిర్ణయం తీసుకోనట్లయితే సుమోటోగా మరోసారి విచారణ చేస్తామని తెలిపింది. ఈ మేరకు హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై స్పీకర్ అనర్హత వేటు వేసేలా అసెంబ్లీ కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ, ఇతరులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై ఇరుపక్షాల వాదనలు గత నెల 7న పూర్తయ్యాయి. నేడు తీర్పును వెలువరిస్తూ పిటిషన్ల విచారణపై షెడ్యూల్ రిలీజ్ చేయాలని స్పీకర్‌ను ఆదేశించింది. నోటీసులు ఎప్పుడు ఇస్తారు, విచారణ ఎప్పుడు జరుపుతారు, ఎప్పటివరకు వాదనలు వినాలి, ఎప్పటిలోగా ప్రొసీడింగ్స్ పూర్తి చేయాలనే విషయాలను ప్రకటించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా షెడ్యూల్ విడుదల చేయకపోతే సుమోటోగా విచారణ జరుపుతామని స్పష్టం చేసింది. గత ఏప్రిల్ 24న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు లోతుగా విచారించింది. బీఆర్ఎస్ తరపున గెలిచి, కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్రావు (భద్రాచలం)పై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద పిటిషన దాఖలు చేయగా, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి మరొకరు పిటిషన్ దాఖలు చేశారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేలు వీరే..

బీఆర్ఎస్ పార్టీ టికెట్ తో గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అయ్యారు. దీనిపై మండిపడ్డ బీఆర్ఎస్.. ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు నోటీసులు ఇచ్చింది. దీనిపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా పెండింగ్ లో పెట్టడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానందగౌడ్‌లు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు.. వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సోమవారం స్పీకర్ కార్యాలయానికి ఆదేశాలు జారీ చేసింది.

## రాహుల్ గాంధీ వైఖరి చూసి
## ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది

హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్ పార్టీకి హైకోర్టు తీర్పు చెంపపెట్టులాంటిదని చెప్పారు. నాలుగు వారాల తర్వాత దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావుల పదవులు ఊడటం ఖాయమని అన్నారు. పార్టీ ఫిరాయింపులు జరిగిన అన్ని నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు తప్పవని... ముందు నుంచి కూడా తాము ఇదే విషయాన్ని చెపుతున్నామని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ అంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. అన్ని కోర్టుల్లో, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి శిక్ష తప్పదని అన్నారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్ పార్టీ వైఖరి ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉందని విమర్శించారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ వైఖరి చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని అన్నారు.


## ప్రకాశం బ్యారేజీకి మళ్లీ భారీగా వరద నీరు..
## 70 గేట్ల ఎత్తివేత!



హైదరాబాద్: ప్రకాశం బ్యారేజీకి మళ్లీ వరద పోటెత్తడంతో భారీగా నీరు చేరుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి బ్యారేజీకి 4.50 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో బ్యారేజీ 70 గేట్లు ఎత్తి నీటిని సముద్రంలోకి వదిలారు. మున్నేరు, పులిచింతల, కట్టలేరు నుంచి బ్యారేజీకి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రస్తుతం బ్యారేజీ నీటిమట్టం 13 అడుగులపైకి చేరిందని, ఈ నేపథ్యంలోనే మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. సహాయక చర్యలను ముమ్మరం చేసింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. బ్యారేజీ పరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## 'వైద్యురాలి తల్లిదండ్రులకు
# లంచం ఇవ్వలేదు'..

మొదటి పేజి తరువాయి



కోల్‌కతా: కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసు దర్యాప్తులో పోలీసులు అక్రమాలకు పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లిదండ్రులు చేసిన ఆరోపణలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. వారు చేసిన ఆరోపణలను దీదీ కొట్టిపారేశారు. తమ ప్రభుత్వంపై అపనిందలు వేసే ప్రయత్నమంటూ మండిపడ్డారు. "బెంగాల్ ప్రభుత్వాన్ని అపనిందలపాలు చేసే ప్రయత్నం జరుగుతోంది. బాధితురాలి తల్లిదండ్రులకు మేము ఎప్పుడూ డబ్బు ఇవ్వలేదు. ఒక నిండు జీవితాన్ని డబ్బు ఎప్పటికీ భర్తీ చేయలేదు. కానీ, వారి కుమార్తె జ్ఞాపకార్థం ఏదైనా మంచి పని చేయాలని భావిస్తే.. వారికి మా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చా. ఆ విషయంలో వారు నన్ను ఎప్పుడైనా సంప్రదించవచ్చు. ఎప్పుడు ఏం మాట్లాడాలో నాకు తెలుసు" అని దీదీ పేర్కొన్నారు.

ఇది వారి కుట్రే..

"ఇదంతా కేంద్రంలోని భాజపా చేస్తున్న కుట్ర. ఇందులో వామ పక్షాలు కూడా ఉన్నాయి. మా ప్రభుత్వంపై కుట్ర చేస్తున్నాయి. పొరుగు దేశంలోని పరిస్థితులను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయి. భారత్, బంగ్లాదేశ్ రెండూ వేర్వేరు దేశాలు అనే విషయాన్ని కూడా మర్చిపోయారు" అని మమతా బెనర్జీ ఆరోపించారు. నిరసలు కొనసాగిస్తున్న వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని సీఎం కోరారు.

పోలీసులు లంచం ఇవ్వాలనుకున్నారు.. కోల్‌కతా వైద్యురాలి కుటుంబం సంచలన ఆరోపణలు

కాగా.. కేసు దర్యాప్తులో పోలీసులు అక్రమాలకు పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లిదండ్రులు సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. కేసును తప్పుదోవ పట్టించేందుకు పోలీసులు ప్రయత్నించారని.. హడావుడిగా తమ కుమార్తె దహన సంస్కారాలు పూర్తి చేయించారని తెలిపారు. తమకు లంచం కూడా ఇవ్వజూపారని ఆరోపించారు. ప్రజలకు వాస్తవాలు తెలియనీయకుండా కేసును అణగదొక్కేందుకు పోలీసులు మొదటి నుంచీ ప్రయత్నిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై తాజాగా స్పందించిన దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు.




# బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం..

ఒడిశాలోని పూరి తీరానికి 50 కి.మీ. దూరంలో గంటకు 10 కి.మీ. వేగంతో వాయుగుండం నెమ్మదిగా కదులుతోందని వివరించారు. దీని ప్రభావంతో తీరం వెంబడి పెనుగాలులు వీస్తాయని వివరించారు. ఈ వాయుగుండం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి, గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఉత్తరాంధ్ర, అంబేద్కర్ కోనసీమ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. గంగవరం, కళింగపట్నం, భీమునిపట్నం, కాకినాడ పోర్టులలో మూడో నెంబర్ ప్రమాద సూచికను జారీ చేశారు. భారీ వర్షాలకు వాగులు, వంకలు ఉప్పొంగుతున్నాయని, వాయుగుండం ప్రభావంతో వరదలు ముంచెత్తే ప్రమాదం ఉందని అధికారులు ప్రజలను హెచ్చరించారు. వాగులు దాటే ప్రయత్నం చేయొద్దని, లోతట్టు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున ఘాట్ రోడ్ లలో ప్రయాణించవద్దని వాహనదారులను హెచ్చరించారు. పలు ఘాట్ రోడ్ లలో వాహనాల రాకపోకలను అధికారులు నిషేధించారు. వాయుగుండం ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు వెల్లడించారు. కుమ్రంభీం, ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఖమ్మం జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

భారీ వర్షం బీభత్సం.. ఉత్తర కోస్తా ఆంధ్రలో రెడ్ అలర్ట్!

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఉత్తర కోస్తా ఆంధ్రా, గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమై రోడ్డు రవాణాకు అంతరాయం కలుగుతోంది. ఉమ్మడి జిల్లాలైన విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో వరుసగా రెండోరోజు సోమవారం కూడా ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. దీంతో భారీగా వరదనీరు పోటెత్తి రోడ్లు, పొలాలు నీట మునిగాయి. ఎగువ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున వస్తున్న వరదనీరు కారణంగా వాగులు పొంగిపొర్లుతున్నాయి. దాంతో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. డజన్ల కొద్దీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో మరింతగా వర్షాలు కురిసే అవకాశం ఉందని పలు జిల్లాలకు పోర్ట్ మెటియోలాజికల్ కార్యాలయం రెడ్ అలర్ట్ జారీ చేసింది. దాంతో అధికారులు ఆయా జిల్లాలలోని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున ఘాట్ రోడ్లను అధికారులు మూసివేశారు. కాగా, శ్రీకాకుళంలో వరదల్లో ఓ మినీ వ్యాన్ కొట్టుకుపోగా, స్థానికులు వాహనం డ్రైవర్‌ను రక్షించారు. అనకాపల్లి జిల్లాలోని తాండవ, కల్యాణపులోవ రిజర్వాయర్లు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. దాంతో అధికారులు తాండవ జలాశయం రెండు గేట్లను ఎత్తి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జలాశయం పూర్తి సామర్థ్యం 380 అడుగులు ఉండగా.. ప్రస్తుతం రిజర్వాయర్‌లో నీటిమట్టం 379 అడుగులుగా ఉంది. రిజర్వాయర్‌లోని నీరు పక్కనే ఉన్న రోడ్డు మీదుగా ప్రవహిస్తోంది. దాంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. చెరువులు పొంగి పొర్లడంతో ముందుజాగ్రత్త చర్యగా నర్సీపట్నం-తుని మధ్య రహదారిని అధికారులు మూసివేశారు. అటు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక ఇటీవల కురిన భారీ వర్షాల కారణంగా విజయవాడ, దక్షిణ కోస్తా ఆంధ్రలోని కొన్ని జిల్లాల్లో 45 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విధ్వంసం నుండి ఇంకా పూర్తిగా కోలుకోకముందే ఇప్పుడు ఉత్తర కోస్తా ఆంధ్ర వరద ముప్పును ఎదుర్కొంటోంది.

# ఐఐహెచ్‌టీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి




పదవులను కూడా తృణప్రాయంగా వదులుకున్నారన్నారు. కానీ కొంతమంది మాత్రం తెలంగాణ కోసం రాజీనామాలు చేస్తున్నామని చెప్పి ఉప ఎన్నికలు తీసుకొచ్చారని విమర్శించారు. అలా వచ్చిన ఉప ఎన్నికల సమయంలో సెలెక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగమని చెప్పుకున్నారని విమర్శించారు. గజ్వేల్‌లో ఫామ్ హౌస్ నిర్మించుకున్నారని ఆరోపించారు. కేసీఆర్, కొండా లక్ష్మణ్ బాపూజీల త్యాగాలలోని తేడాలను గుర్తించాలన్నారు. ఉప ఎన్నికల్లో కలెక్షన్లు, సెలెక్షన్లతో కొంతమంది బాగుపడ్డారని మండిపడ్డారు. కానీ బాపూజీ నిస్వార్థంతో తెలంగాణ కోసం త్యాగాలు చేశారని, అందుకే ఐఐహెచ్‌టీకి ఆయన పేరును పెడుతున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో చేనేతల జీవన విధానంలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. సిరిసిల్ల నేతన్నలకు బకాయిలు కూడా చెల్లించలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం వచ్చాక వెంటనే విడుదల చేశామన్నారు. చేనేతల రుణభారం రూ. 30 కోట్లు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నైపుణ్యం గల చేనేత కళాకారులు, నూతన ఆవిష్కరణల కోసం ఐఐహెచ్‌టీని ప్రారంభించినట్లు చెప్పారు.

ఐఐహెచ్‌టీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో చేనేత సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం మరియు అభివృద్ధికి ముందడుగు పడింది. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సంస్థ చేనేత సాంకేతికతలలో అధునాతన శిక్షణను అందిస్తుంది. దాంతో పాటు ఆధునిక సంప్రదాయ కళల సంరక్షణను కాపాడుతుంది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతిక వారసత్వం మరియు ఆర్థిక వ్యవస్థలో చేనేత రంగానికి ఉన్న ప్రాధాన్యతను వివరించారు. విద్య మరియు నైపుణ్యాభివృద్ధి, వారి జీవనోపాధికి ప్రభుత్వం అందించే సహకారం గురించి సీఎం మాట్లాడారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి భరోసా ఇవ్వడం ద్వారా నేత కార్మికులు మరియు చేతివృత్తులపై రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతను కొనియాడారు. కొత్తగా ప్రారంభించిన ఇన్‌స్టిట్యూట్ చేనేత కమ్యూనిటీని బలోపేతం చేయడంలో మరియు రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వం నేతన్నలకు అన్ని రకాలుగా ఆదుకుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా నేతన్నకు చేయూత పథకం కింద 36,133 మంది లబ్ధిదారులకు రూ. 290 కోట్ల నిధులను విడుదల చేశారు. రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. చేనేత నైపుణ్యంలో శిక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఇప్పటివరకు దేశంలో కేవలం ఆరు ప్రాంతాల్లో మాత్రమే ఐఐహెచ్‌టీలు ఉన్నాయని. ఈ సంస్థ ఏర్పాటుతో ఏటా 60 మంది విద్యార్థులకు శిక్షణ సహకారం అందుతుందన్నారు. శిక్షణ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చేనేత, టెక్స్‌టైల్స్‌లో డిప్లొమా సర్టిఫికేట్ లు అందజేస్తామని చెప్పారు. నాంపల్లిలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల నిపుణులు పాల్గొన్నారు.

## యాగి తుఫాన్ చైనాను
# హడలెత్తించింది

చైనా: యాగి తుఫాన్ చైనాను హడలెత్తించింది. అత్యంత ప్రమాదకర స్థాయిలో తుఫాన్ బీభత్సం సృష్టించింది. 234 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచడంతో మనుషులు, కార్లు కొట్టుకుపోయాయి. ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. యాగి ప్రభావంతో వియత్నాం వణికిపోయింది. వదరలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో మరణించిన వారి సంఖ్య 59కి చేరింది. ఇక ఉత్తర వియత్నాంలో అనేక నదులు ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. వరదల కారణంగా ఓ ఉక్కు వంతెన హఠాత్తుగా కుప్ప కూలిపోయింది. ఈ ఘటనలో అనేక కార్లు, ట్రక్కులు కొట్టుకుపోయాయి. మరో ఘటనలో 20 మంది ప్రయాణికులతో కూడిన బస్సు కూడా వరద ప్రవాహంలో కొట్టుకుపోయింది. ఉక్కు వంతెన కూలిన ఘటనలో 10 కార్లు, ట్రక్కులు, రెండు బైక్‌లు నీళ్లలో పడిపోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. ముగ్గురిని రక్షించగా.. మరో 13 మంది గల్లంతయ్యారు. యాగి టైఫూన్ శనివారం వియత్నాం తీరం దాటగా.. ఆ సమయంలో అక్కడి ఉత్తర తీర ప్రాంతాలు వణికిపోయాయి. దాదాపు 234 కిలోమీటర్ల వేగంగా ప్రచండ గాలులు వీచాయి. దీంతో వియత్నాం వణికిపోయింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో 30 లక్షల మందికి పైగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లక్షల హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. ఈ ప్రాంతాన్ని తాకిన అత్యంత శక్తిమంతమైన టైఫూన్‌ల్లో 'యాగి'ని ఒకటిగా పేర్కొంటున్నారు. వంతెన కూలిపోయిన ఘటనలో 10 కార్లు, రెండు స్కూటర్లు ఎర్ర నదిలో పడిపోయినట్లు ఉప ప్రధాన మంత్రి హో డక్ ఫోక్ సోమవారం తెలిపారు. ముగ్గురు రక్షించగా.. 13 మంది గల్లంతయ్యారని వెల్లడించారు. ఇక ప్రాణనష్టం ఎంత జరిగింది అనేది ఇంకా స్పష్టత రాలేదన్నారు. వీలైనంత త్వరగా పాంటూన్ వంతెనను నిర్మించాలని మిలిటరీని ఆదేశించినట్లు మంత్రి హో చెప్పారు. యాగీ ఈ సంవత్సరం ఆసియాలో అత్యంత శక్తివంతమైన తుఫానుగా అభివర్ణించారు. ఇది శనివారం వియత్నాంలో ల్యాండ్‌ఫాల్‌లో తీరం దాటినప్పుడు 59 మంది చనిపోయారని వెల్లడించారు. గంటకు 203 కిమీ వేగంతో బలమైన గాలులు వీచాయన్నారు. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదల కారణంగా కనీసం 44 మంది బాధితులు మరణించారని దేశ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సోమవారం తెలిపింది. వీరిలో 68 ఏళ్ల మహిళ, ఏళ్ల బాలుడు మరియు నవజాత శిశువు ఉన్నారన్నారు. 240 మందికి పైగా గాయపడ్డారని చెప్పారు. 1.5 మిలియన్ల మంది ఇప్పటికీ విద్యుత్తు లేకుండా ఉన్నారని తెలిపారు. హనోయితో సహా 12 ఉత్తర ప్రావిన్స్‌లలో పాఠశాలలు తాత్కాలికంగా మూసివేయబడ్డాయి. డజన్ల కొద్దీ ఫిషింగ్ బోట్లు కొట్టుకుపోయాయి. ఆదివారం డజను మంది మత్స్యకారులు తప్పిపోయినట్లు నివేదిక అందిందన్నారు. వియత్నాంలోని తీరప్రాంత పట్టణాల నుంచి దాదాపు 50,000 మంది ప్రజలను ఖాళీ చేయించారు. అధికారులు ఇళ్లలోనే ఉండాలని హెచ్చరిక జారీ చేశారు.

## మంత్రుల మధ్య కోఆర్డినేషన్ మిస్..

మొదటి పేజి తరువాయి



మంత్రులు,అధికారులు శ్రమించినా..ప్రాణనష్టాన్ని నివారించలేకపోయారు..ఆ ఘటన మరువకముందే మరో విపత్తు బెజవాడను ముంచెత్తింది..లక్షల మంది బాధితులు ఇబ్బందులు పడుతున్నారు.. ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసినా..మంత్రుల మధ్య కోఆర్డినేషన్ లేకపోవడం ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చింది..ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు.. మరో ఇరవై నాలుగు మంది మంత్రులు కూటమి ప్రభుత్వంలో ఉన్నారు. ఇందులో ముగ్గురు జనసేనకు చెందిన వారు అయితే ఒకరు బీజేపీకి చెందిన వారు. వీరంతా కుదురుకోకముందే విపత్తులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.. ప్రాణాలు తీస్తున్నాయి.. మంత్రులందరూ కలిసి ప్రజలకు అండగా నిలవాల్సిన సమయంలో వారు చేతులెత్తేశారనే ప్రచారం ఊపందుకుంది.. మంత్రుల మధ్య సరైన కో ఆర్డినేషన్ లేదని వారి పనితీరు ఇంకా మెరుగుపడాలని వార్తలు వస్తున్నాయి. తమకు వరద సాయం అందలేదని సాక్షాత్తూ సీఎం చంద్రబాబుతోనే బాధితులు చెప్పారంటే మంత్రుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు..వరద బాధితులకు ఆహారం అందించే విషయంలో ఏ మంత్రిత్వ శాఖ పనిచెయ్యాలనే దానిపై మంత్రులకు క్లారిటీ లేదట.. గత ప్రభుత్వంలో సీఎం జగన్ ప్రారంభించిన రేషన్ సరుకుల వాహనాలను ఇప్పటి ప్రభుత్వం ఉపయోగించింది.. ఆ వాహనాల ద్వారానే నిత్యవసర సరుకులను బాధితులకు అందించింది. అయితే వాటిని కూడా పూర్తి స్థాయిలో వినియోగించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.. దీనిపై సీఎం చంద్రబాబుకు ఫిర్యాదులు రావడంతో ఆయన నేరుగా రంగంలోకి దిగారు.. ఆయన ఆరా తీయగా అసలు విషయం బయట పడింది.. మునిసిపల్ శాఖామంత్రి నారాయణకు, పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ కు వరద సాయం విషయంలో సమన్వయం లేదని.. అందుకే బాధితులకు సాయం అందలేదని సీఎం గ్రహించారట..మంత్రి మనోహర్ నారాయణపై ఫిర్యాదు కూడా చేశారట.. మునిసిపల్ శాఖ నుంచి వాహనాలుఇస్తామని చెప్పి ఇవ్వలేదని.. అందువల్లే సరైన సమయంలో ప్రజలకు నిత్యవసరాలు అందించలేకపోయామని అన్నారట.. దీనిపై చంద్రబాబు నాయుడు వారిద్దరిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ప్రచారం జరుగుతోంది.. భారీ విపత్తు సంభవించినప్పుడు అందరూ కలిసి పనిచెయ్యాల్సిందిపోయి.. సమన్వయం లేకపోతే ఎలా అని ఆయన ఫైర్ అయ్యారట.. మంత్రుల పనితీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని సీఎం అన్నారట.. సోషల్ మీడియాలో సైతం వీరి సంభాషణ వైరల్ గా మారింది..

## జగన్ పాస్‌పోర్ట్ కేసులో
## తీర్పును రిజర్వ్ చేసిన ఏపీ హైకోర్టు




అమరావతి: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పాస్‌పోర్ట్ కేసులో తీర్పును ఏపీ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈ అంశంలో ఎల్లుండి తీర్పును వెలువరించనుంది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. సార్వత్రిక ఎన్నికల్లో జగన్ అధికారం కోల్పోవడంతో ఆయన డిప్లొమేటిక్ పాస్‌పోర్ట్ రద్దయింది. దీంతో ఆయన జనరల్ పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే కోర్టు నుంచి ఎన్‌వోసీ కావాలని పాస్‌పోర్ట్ కార్యాలయం అడిగింది. దీంతో జగన్ విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏడాదికి పాస్‌పోర్ట్ ఇవ్వాలని ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే తనకు అయిదేళ్లకు పాస్‌పోర్ట్ కావాలంటూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం సుదీర్ఘ వాదనలు విన్నది. అనంతరం తీర్పును వాయిదా వేసింది.

## ముంపు సమస్య నుంచి వారిని కాపాడేందుకు
## శాశ్వత పరిష్కారం చూపిస్తాం

మొదటి పేజి తరువాయి



సుద్దగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎమ్మెల్యేగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీలు పేరుతో చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారని, ఆ తప్పులను కూటమి ప్రభుత్వంలో సరి చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. గొల్లప్రోలులోని జగనన్న కాలనీ స్థలాన్ని లోతట్టు ప్రాంతంలో కొనేశారని, రూ. 30 లక్షల ఎకరా భూమి మార్కెట్ ధరను రూ. 60 లక్షలు చెల్లించి కొన్నారని పవన్ ఆరోపించారు. ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సూచనలు ఇస్తున్నాం. ప్రజల బాధలు వెతలు స్వయంగా పరిశీలించేందుకే ఈ రోజు ఆరోగ్యం సరిగా లేకపోయినా క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చానని పవన్ తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చిందని, కష్టాల్లో ఉన్న పంచాయతీలను ఆదుకోవడం బాధ్యతగా తీసుకున్నానని తెలిపారు. బుడమేరుకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా వంటి వ్యవస్థ కంటే ముందుగా ఆక్రమణలు చేసిన వారితో మాట్లాడాలన్నారు. బుడమేరు ఆక్రమణలు చాలా మంది తెలిసో తెలియకో చేసిన వారు ఉన్నారు. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారు. ముందుగా ఆక్రమణలు గుర్తించి అందరితో కలిసి కూర్చుని మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది అన్నది నా వ్యక్తిగత అభిప్రాయం అన్నారు. నదీ పరివాహక ప్రాంతాలు వాగు పరివాహక ప్రాంతాల్లో కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. అనుకోకుండా వచ్చిన భారీ వర్షాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్రమంతటా ఈ వర్షాలున్నాయన్నారు.

## మహిళలకు శుభవార్త..సీఎం రేవంత్ కీలక నిర్ణయం

హైదరాబాద్: కేసీఆర్కు కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువ నీడ ఇచ్చారని సీఎం రేవంత్ తెలిపారు. నాంపల్లిలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని(ఐఐహెచ్టీ) వర్చువల్గా ప్రారంభించారు. లలిత కళాతోరణంలో ఇందుకు సంబంధించిన ప్రారంభోత్సవం నిర్వహించారు. చేనేత అభయహస్తం లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ బాపూజీ స్థలం ఇచ్చారన్నారు. తెలంగాణ కోసం పదవులను తృణప్రాయంగా వదులుకున్నారని చెప్పారు. కానీ కొంత మంది రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలు, ఉపఎన్నికలు తెచ్చారన్నారు. ఆ ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లు చేసి త్యాగమని చెప్పుకొంటున్నారని విమర్శించారు. గజ్వేల్లో ఫాంహౌస్లు ఏర్పాటు చేసుకున్నారన్నారు. కేసీఆర్, కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలకు తేడా గమనించాలన్నారు. ఉప ఎన్నికల్లో సెలక్షన్లు, కలెక్షన్లతో బాగుపడిందెవరో ప్రజలకు తెలుసన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ ఎప్పుడూ గుర్తిస్తుందని చెప్పారు. ఐఐహెచ్టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకుందామన్నారు. ఐఐహెచ్టీ ఏర్పాటు చేయాలని ప్రధాని, కేంద్రమంత్రులను కోరామని సీఎం రేవంత్రెడ్డి తెలిపారు. 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏటా 2 చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. చేనేతల రుణభారం రూ.30 కోట్లు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కుల, చేతి వృత్తులకు సముచిత న్యాయం చేస్తాం" అని రేవంత్రెడ్డి తెలిపారు. నైపుణ్యం గల చేనేత కళాకారులు, నూతన ఆవిష్కర్తల కోసం ఐఐహెచ్టీ ప్రారంభించారు. చేనేత రంగంలో ఆవిష్కర్తల ప్రోత్సాహానికి ప్రత్యేక కోర్సులు, శిక్షణ కార్యక్రమాలను ఇక్కడ అందించనున్నారు. అధునాతన పరిశోధన అవకాశాలను ఈ సంస్థ కల్పించనుంది. ఏటా 60 మందికి టెక్స్టైల్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సులు ఇవ్వనున్నారు.

## తెలుగుదేశం గూటికి చాకిచెర్ల సర్పంచ్



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): వైసీపీ మద్దతుతో గెలిచిన, ఉలవపాడు మండలం చాకిచెర్ల పంచాయతీ సర్పంచ్ వీరమల్లు విజయమ్మ సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు.కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరగా, ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. సర్పంచ్ తో పాటు 10 వ వార్డు సభ్యుడు ప్రళయకావేరి అంకయ్య, వైసీపీ నేత తోట వెంకటనారాయణ తదితరులు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావుపై నమ్మకం, ఆయన కల్పిస్తున్న భరోసాతో టిడిపిలో చేరుతున్నామని సర్పంచ్ తెలిపారు. వైసీపీ పాలనలో పంచాయతీలో చిన్న అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేకపోయామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలతో పంచాయతీల్లో మళ్లీ వెలుగులు నిండుతున్నాయని అన్నారు.ఈ సందర్భంగా కొత్తగా పార్టీలో చేరినవారు, ఎమ్మెల్యే నాగేశ్వరరావుని శాలువాతో సత్కరించారు. గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సర్పంచ్ కు హామీ ఇచ్చారు. పారిశుద్ధ్యం, తాగునీరు, ఇతర అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో చాకిచెర్ల గ్రామ టిడిపి అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## కందుకూరు సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తిరుమణి శ్రీ పూజ

### సబ్ కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు తిరుమణి శ్రీ పూజ. సబ్ కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. ఈ



సందర్భంగా ఆమెకు పూల మొక్కను అందజేశారు.నియోజకవర్గంలో సమస్యలు, ఇతర అంశాలపై చర్చించారు. మరోవైపు కందుకూరు మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కొర్రపాటి అనూష, ఎమ్మెల్యే నాగేశ్వరారావుని బడేవారిపాలెంలోని ఆయన ఇంటివద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.

## టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి శ్రేణులు



టంగుటూరు, (శుభోదయం న్యూస్): టంగుటూరు ఎస్సైగా నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై నాగమల్లేశ్వరరావును సోమవారం టంగుటూరు మండల, గ్రామ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జయవరం గ్రామంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి ఆయనకు వివరించడం జరిగింది. అందుకు ఆయన స్పందనగా సమస్యలు పరిష్కరించే క్రమంలో తప్పక కృషి చేస్తామని ఎస్ఐ నాగమల్లేశ్వరరావు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఎస్సైని కలిసిన వారిలో జయవరం గ్రామ టిడిపి అధ్యక్షులు ఎర్ర మోసు సుధాకర్, ఉపాధ్యక్షులు ఐనంపూడి భైరవ్ కుమార్, జనసేన, బిజెపి నాయకులు మరియు టిడిపి టంగుటూరు మండల అధ్యక్షులు కామని విజయ్ కుమార్ తదితరులు వారితో పాటు ఉన్నారు.

## రోడ్డున పడ్డ గిరిజన కుటుంబాలను తక్షణం ఆదుకోండి : దళిత సంఘాల నాయకులు



ట్రగుంట, (శుభోదయం న్యూస్) : బోగోలుమండలం అల్లిమడుగులో ఈనెల రెండవ తేదీరాత్రి పాముకాటుకు గురిఅయి మరణించిన బచ్చుశంకర్ కుటుంబాన్నిఆదుకొని మృతికికారకులైన వైద్యాధికారులపైతక్షణం చర్యలుతీసుకోవాలని దళితసంఘాలనాయకులు సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో



తాసిల్దార్ మలిశెట్టి సురేష్ బాబుకు వినతి పత్రం సమర్పించారు ముందుగా మృతుని కుటుంబ సభ్యులు దళిత సంఘం నేతలతో కలిసి బోగోలు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరమైన వైద్య సదుపాయం అందించేందుకు లక్షల జీతాలు ఇచ్చి ప్రభుత్వం వైద్యశాలలు ఏర్పాటు చేస్తే అవసరమైన మందులు అందుబాటులో ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రాణాలు హరిస్తున్నారన్నారు మూడు కుటుంబాలకు ఆధారమైన వ్యక్తి మరణించడం వలన భార్యా పిల్లలు అనాధలైపోవడంతో పాటు తల్లిదండ్రులు తనపై ఆధారపడ్డ చెల్లెలు బిడ్డలు కూడా రోడ్డున పడ్డారన్నారు ఈ దుశ్చర్యలకు పాల్పడ్డ వైద్యాధికారులపై తక్షణం చర్యలు తీసుకుని రోడ్డును పడ్డ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు పై కార్యక్రమంలో ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కావాటి శ్రీనివాసులు జిల్లా దళిత సంఘర్షణ సమితి అధ్యక్షుడు శెట్టిపల్లి మళ్లీ బాధిత కుటుంబ సభ్యులు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోతురాజు కాలువను ఆధునీకరించాలి

### నగర పాలక సంస్థ కమిషనర్ కి ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి



ఒంగోలు, (శుభోదయం న్యూస్): ఒంగోలు నగరంలో పోతురాజు కాలువ త్వరగా ఆధునికరించాలని ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ వై వెంకటేశ్వరరావుకి ఈరోజు ఉదయం ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ సభ్యులు కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది. పోతురాజు కాల్వ గతంలో ఆధుని కరణ పనులు మొదలు పెట్టి 20 శాతం పనులు మాత్రమే జరిగాయి. అది కూడ క్వాలిటీ లేని నిర్మాణం జరిగింది. చాల చోట్ల గోడలు కూలి పోయాయి నాసి రకం కాంక్రీట్ పనులు చేసి 30 నుంచి 40 కోట్లు బిల్లులు కూడ చేసుకున్నారు. ఇప్పటికైనా పోతురాజు కాల్వ ఆధునికరించాలని రెండు వైపుల ఆక్రమణలు తొలిగించి రెండువైపులా రోడ్డు నిర్మాణం చేసి నగరం మరియు కర్నూలు రోడ్డు ముంపు నుంచి నగర ప్రజలను కాపాడాలని కోరడం జరిగింది. కాల్వ 518 అడుగులు వెడల్పు నగరంలో 9 కిలోమీటర్ల దూరం ఉంటుంది. నగర కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ త్వరలో మూడు నాలు శాఖల అధికారులతో బృందం పర్యటిస్తానని పనులు మొదలు అవుతుంది అని ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. నగర పాలక సంస్థ కమిషనర్ కలిసిన ప్రతినిధుల బృందం కొల్లా మధు, మారెళ్ళ సుబ్బారావు, ధన్నారపు మస్తాన్ రావు, రామయ్య చౌదరి పాల్గొన్నారు .

## వినాయక చవితి నిమజ్జనంలో అపశృతి




కావలి, (శుభోదయం న్యూస్):వినాయక నిమజ్జనానికి వెళుతూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ టైర్ కింద పడి యువకుడు మృతి చెందాడు. కావలి పట్టణంలోని ఇంద్రానగర్ కి చెందిన మొగిలి రమేష్ (27) మూడవరోజు వినాయకుడి నిమజ్జనానికి తుమ్మలపెంట సముద్రం నికి వెళుతుండగా కొలదిన్నె గిరిజన కాలనీ సమీపంలో ట్రాక్టర్ పైనుంచి ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. ట్రాక్టర్ టైర్ అతనిపై ఎక్కడంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు రమేష్ ని హుటాహుటిన కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించగా రమేష్ మృతి చెందాడని వైద్యులు నిర్ధారించి పోస్టుమార్టానికి తరలించారు. ఎంతో ఆనందంగా వినాయక పండుగ జరుపుకొని నిమజ్జనానికి వెళుతూ రమేష్ చనిపోయాడని తెలుసుకున్న కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. రమేష్ బేల్దారి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, మరణించాడు అని తెలియడంతో ఇంద్రానగర్ లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఇండియన్ ఫిలిం మేకర్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ గా డాక్టర్ అక్కమ్మగారి సూర్యనారాయణ



కదిరి, (శుభోదయం న్యూస్): జాతీయ ఇండియా ఫిలిం మేకర్ అసోసియేషన్ చైర్మన్ గా కదిరి పట్టణం 16 వార్డ్ బేరిపల్లి కాలనీకి చెందిన డాక్టర్ అక్కమ్మగారి సూర్యనారాయణ ఎన్నికయ్యారు. ఇండియన్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు దిలీప్ కుమార్,రామచంద్ర రెడ్డి ఒడిస్సా రాష్ట్రానికి ఇండియన్ ఫిలిం మేకర్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ గా కే.కే. సుమన్ లను ఎన్నుకున్నట్లు సోమవారం తమ అధికారికంగా వెబ్సైట్ ద్వారా ప్రకటించారు.జాతీయ చైర్మన్ గా ప్రకటించిన సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ హర్షంవ్యక్తం చేశారు. సినీ పరిశ్రమకు తన సేవలు అందిస్తానని,కళాకారులకు తన వంతు సహకారం చేస్తానని విలేకరుల సమావేశంలో తెలియజేశారు.వచ్చే నెల 17న భువనేశ్వర్ లో జరిగే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఒడిస్సాలో జరిగే అంతర్జాతీయ చలనచిత్రోత్సవం జరగబోతోందన్నారు.ఈ ఫెస్టివల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిత్రనిర్మాతలు రూపొందించిన చిన్న, ప్రామాణికమైన చిత్రాలను ప్రదర్శిస్తారని తెలిపారు.జయదేవ్ భవన్లో జరిగే ఈ ఫెస్టివల్లో దాదాపు 100 చిత్రాలను ప్రదర్శించుకున్నారని తెలియజేశారు.ఈ ఫిలిం ఫెస్టివల్ కి ఫ్యూచర్ ఫిలిమ్స్ , షార్ట్ ఫిలిమ్స్ , డాక్యుమెంటరీ ,వెబ్ సిరీస్ చిత్రనిర్మాతలు కూడా ఫెస్టివల్లో పాల్గొనవచ్చునన్నారు.అన్ని వర్గాల ప్రజలు ఇందులో పాల్గొనవచ్చునన్నారు.సినిమా సమర్పణకు చివరి తేదీ 10 అక్టోబర్ 2024గా ఉంటుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జాతీయ అధ్యక్షుడు దిలీప్ కుమార్,హెచ్.ఆర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి, సినీ దర్శకుడు పవన్ కుమార్, ఎస్. బాదుల్లా ఒడిశా రాష్ట్ర అధ్యక్షుడు కెకె సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి వరద సహాయం చెక్ ను అందించిన పందిటి హరీష్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణానికి చెందిన టిడిపి ఫోర్ మెన్ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు పందిటి హరీష్ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ముగ్గురు నరసింహారెడ్డి ఆదేశాలతో విజయవాడ వరద బాధితుల సహాయార్థం లక్ష రూపాయలు చెక్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి అందజేశారు. హరీష్ మిత్రులు కూడా మరొక 50 వేల చెక్ ను ముఖ్యమంత్రి కి అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు సహాయం చేసిన , చేస్తున్న దాతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పందిటి హరీష్, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు, ఎం దొరబాబు, పానుగంటి చలపతి తదితరులు పాల్గొన్నారు.


## కలాం జాతీయ అవార్డుకు ఎన్నికైన డాక్టర్ ఏకుల అనంతనాగ్



పిడుగురాళ్ల, (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ఏకుల అనంతనాగ్ గత ఇరవై సంత్సరాలుగా సెన్మడ్స్ సంస్థ ద్వారా చేస్తున్న సేవలు గుర్తించి బెంగళూరులోని సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా 2024సెప్టెంబర్ 14 న బెంగళూరు జక్కుర్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సముదాయ భవనంలో జాతీయ అవార్డుల ప్రధానత్స్ కార్యక్రమంలో డాక్టర్ ఏకుల అనంతనాగ్ కి డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలాం జాతీయ అవార్డును అందిచనున్నారని సోమలరాజు ఫౌండేషన్ ఆధ్యక్షులు యస్ శివరాజ్ తెలియజేశారు.సెన్మడ్స్ సంస్థ వ్యవస్థాపకలు డాక్టర్ ఏకుల హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ నక్క శంకర్, సెక్రటరీ వరికల్లు మేరి,ట్రెజరర్ బొరుగడ్డ అనురాధ, సభ్యులు గల్ల ఇంద్రజ, సూరగాని పద్దమ్మవతి,దామవరపు నాగయ్య డాక్టర్ అనంతనాగ్ కి శుభాకాంక్షలు తెలియజేసినారు.

## విఘ్నాలు తొలగించయ్యా వినాకమయ్యా...

### కందుకూరు రోడ్డులోని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని కందుకూరు రోడ్డు నందు కొలువైయున్న గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సి ఎస్ పురం మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి, పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్.ఈ



సందర్భంగా భక్తులకు కమిటీ సభ్యులు, దాతల సహకారంతో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.101,116 భారీ సహాయం అందించిన బి నారాయణ రెడ్డి ని, పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్



ఎం భీమా నాయక్ లను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రథమ పూజ అందుకునే విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి చల్లని దీవెనలతో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో రైతాంగం, వ్యాపార రంగం అభివృద్ధి చెంది ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని భగవంతుని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్, పుప్పాల రామ్మూర్తి, గోపారపు నాగరాజు, నల్లబోతుల మహేష్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, కామినేని వెంకటేశ్వర్లు, పెదపాటి మాల్యాద్రి, చిత్తూరు మురళి, ఆకుల మాల్యాద్రి, యాట రాఘవేంద్ర, డివి మనోహర్, మెంటా నరసింహారావు, వాయినేని రాఘవ, పిడుగు శ్రీనివాసులు, వెంగల్ శెట్టి బాబురావు, ఓగూరు ఏడుకొండలు, తోట రవికుమార్, సరాబు చంద్ర, వరి కూటి హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్లో వైద్యం తీసుకుంటున్న వార్డు సభ్యులు సుబ్రమణ్యంను ఫోన్లో పరామర్శించిన....

### రాజంపేట నియ్హెజక వర్గ జనసేన నాయకులు అతికారి క్రిష్ణ



మండలం, (శుభోదయం న్యూస్ ): మాధవరం-1 గ్రామపంచాయతీ వెంకటేశ్వరాపురం గ్రామంలో నివాసం వుంటున్న వార్డు నెంబరు సామల సుబ్రహ్మణ్యం శుక్రవారం రాత్రి ష్మెటర్ సైకిల్ లో వెళుతుండగా ప్రమాదానికి గురై ఎడమ చెయ్యి విరగగా తిరుపతిలోని ఓ ప్రయివేటు హాస్పిటల్లో చెయ్యి ఆపరేషన్ చేయించుకుని బెడ్ పై వున్న సుబ్రమణ్యంను సోమవారం రాజంపేట నియ్హెజక వర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి క్రిష్ణ ఫోన్లో పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం 10వేలరూపాయల ఆర్దిక భరోసా కల్పించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద విషయం తెలిసిన వెంటనే చాలా బాధపడ్డానని పండుగపూట ప్రమాదం జరగడం పట్ల విచారం వ్యక్తం చేశారు సుబ్రహ్మణ్యం తొందరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్దిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## డప్పు వాయిద్యాలు, ప్రత్యేక కోలాటాలతో పెన్నమ్మ చెంతకు గణనాథుడు



సిద్ధవటం, (శుభోదయం న్యూస్) : మండల కేంద్రమైన సిద్దవటం హై లెవెల్ వంతెన పై వినాయక చవితి వేడుకల్లో భాగంగా సోమవారం పలు గ్రామాల్లో పూజలు అందుకొని 3 రోజు పెన్నమ్మ ఒడిలో గణనాథుడు ప్రత్యేక కోలాటాలతో డప్పు వాయిద్యాల మధ్య, వివిధ రకాల పూలల అలంకరణతో



నిమజ్జనం వైభవంగా జరిగింది గణనాథుడి నిమజ్జనం చూడడానికి వచ్చిన భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు ఎటు చూసినా ప్రసాదాలు, గజ్జోధనం గణనాథుడు భక్తులు భక్తులకు వితరణ చేశారు సిద్ధవటం బ్రిడ్జిపై ప్రత్యేక కోలాటాలతో వివిధ రకాల చెక్క భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గణనాథుడు నిమజ్జనం సజావుగా జరగడానికి సిద్ధవటం మండల యంత్రాంగం అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో పనిచేశారు పెన్నా నది ఒడ్డున గజ ఈతగాళ్లు108 వాహనం ముందస్తు జాగ్రత్తగా అన్ని ఏర్పాటు చేశారు సిద్ధవటం బద్వేల్ అట్లూరు, ఒంటిమిట్ట నందలూరు మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీకి చెందిన గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్, మండల ఎస్సై చిరంజీవి తహసిల్దార్ మురాద్వావలీ ఎంపీడీవో జవహర్ బాబు వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని సేవలో చెంచయ్య నాయుడు

## గణనాథుడి ఉత్సవాలకు,

## 10,116 ఆలయ కమిటీ సభ్యులకు సమర్పణ



సిద్ధవటం, (శుభోదయం న్యూస్) : సిద్ధవటం మండలం భాకరాపేట గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాధుని ఆశీస్సులు తీసుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా శాలవుతో సత్కరించి విఘ్నేశ్వరుని మెమెంటో జ్ఞాపకార్థం అందించారు వినాయక వేడుకలు సందర్భంగా ఉత్సవాలకు 10,116, అందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు సందర్భంగా తెదేపా నేత చెంచయ్య నాయుడు మాట్లాడుతూ ఊరువాడల పండగ తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా వినాయక చవితి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరమని బంధుమిత్రులతో ఆడబిడ్డలతో గ్రామ గ్రామాల్లో సందడి ఏర్పడిందని ప్రతి ఒక్కరికి గణనాథుడు ఆశీర్వాదం ఉండాలని ఆయన తెలియజేశారు రాష్ట్రంలో మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు విఘ్నేశ్వరుడి ఆశీర్వాదం ఉండాలని వరద ముంపు బాధితులకు ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ అన్ని విధాల మా ప్రభుత్వం సేవలు అందిస్తుంటే విష ప్రచారం కోసమే జగన్ బ్యాచ్ తప్పుడు ప్రచారాలు చేస్తుందని విజయవాడలో ముంపు కాలనీ వాసుల్లో 170 వాటర్ ట్యాంకులతో మంచినీరు సరఫరా చేస్తుంటే కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదని వైకాపా గోబెల్స్ ప్రచారం చేస్తుందని నిద్రాహారాలు లేకుండా మా రాష్ట్ర మంత్రులు అధికారులు వరద ముప్పు ఎదుర్కోవడానికి బుడమేరు వద్ద గుండ్లను జెసిబి యంత్రాలతో పూర్తిగా ఆనకట్ట వేసిన విషయం బహుశా వైకాపా నాయకులకు తెలియదేమో ఒకసారి వెళ్లి చూస్తే బాగుంటుందని ఆయన అన్నారు కనీసం వైకాపా నాయకులు సొంత డబ్బులతో వరద బాధితులకు పులిహోర ప్యాకెట్లు కూడా పంచలేదని మీరు తప్పుడు ప్రచారం మానుకొని ఇప్పటికైనా ముంపు వాసులను ఆదుకోవాలని మా కూటమి ప్రభుత్వంపై బురద చల్లడం మానుకోవాలని ప్రజలు మీకు ఐదు సంవత్సరాలు పరిపాలన చేయమని అధికారమిస్తే వ్యవస్థలు సర్వనాశనం చేసి రాష్ట్రాన్ని దివాల చేశారని ఆయన అన్నారు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాఖల వారీగా అభివృద్ధిలో ముందున్నారని ఆయన అన్నారు వైకాపా ప్రజా ప్రతినిధులకు మంచి బుద్ధి ప్రసాదించాలని ఆయనను వేడుకున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాజంపేట అసెంబ్లీ కార్యదర్శిరామ్మోహన్ నాయుడు,ఓబులేసు,సుబ్బరాయుడు, రామయ్య శివ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షించుకోవడం మన బాధ్యత...

# రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): గాజువాక నియోజకవర్గం పర్యావరణాన్ని రక్షించుకోవడం మన బాధ్యత అని రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం జగన్ అన్నారు. ఈ సందర్భంగా 87వ వార్డు లో శ్రీ నిలయం అపార్ట్మెంట్ 90ఫ్లాట్స్ వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు




చేయబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాధం జగన్ పాల్గొని ముందుగా ముఖ్య అతిథుల తో మొక్కలు నాటించి అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిదని, మొక్కల నాటడం వల్ల కాలుష్యం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో వార్డ్ అభవృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు,వర్రే రాంబాబు, పావడ రమణమూర్తి, కణితి ఈశ్వరరావు, ఆనంద్ కుమార్ ,వై. శ్రీనివాస్రావు, జాన్ రమేష్, కనకసత్యం ,దాలయ్య,కళ్యాణ్ చక్రవర్తి, రెడ్డి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయ నిధికి విరాళం




విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ):అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన .పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ: వరద బాధితుల సహాయనిధికి అందించిన రక్షిత్ డ్రగ్స్, సాయినార్ కంపెనీలు సంయుక్తంగా 10 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. రూ “10 లక్షల రూపాయల చెక్కులను రక్షిత్ డ్రగ్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ రామేశ్వరరావు సోమవారం డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ కు అందజేశారు.తుఫాను విపత్తుకి విజయవాడ, పరిసర ప్రాంతాలు జలమయం అవ్వడమే కాకుండా తీవ్ర పంట, ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కొణిదెల పవన్ కళ్యాణ్, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ల పిలుపుమేరకు వరద బాధితుల సహాయ నిధికి ఆర్థిక సహాయం సామాజిక బాధ్యతలో భాగంగా అందజేయడం జరిగిందని చైర్మన్ రామేశ్వరరావు పేర్కొన్నారు. విపత్తు నుండి విజయవాడ పరిసర ప్రాంతాలు త్వరగా కోలుకోవాలని యధాస్థితికి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వెస్ట్ కట్టికింద పల్లి

## అంగన్వాడి కేంద్రంలో జరిగిన పోషకాహార మాసోత్సవాలు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): పామూరు మండలం పడమర కట్టి కింద పల్లి అంగన్వాడీ కేంద్రం నందు సెక్టార్ సూపర్వైజర్ ఎం వి ఎస్ పార్వతి అధ్యక్షతన పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహార ప్రాముఖ్యతపై గర్భిణీ స్త్రీలు, తల్లులు, కిషోర్ బాలికలు, గ్రామస్తులు అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే పోషక పదార్థాలను గర్భిణీ స్త్రీలు తల్లులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. చాలామంది గర్భిణులు బాలింతలు చిన్న పిల్లలు రక్తహీనకు గురవుతున్నారని అటువంటివారు వేరుశెనగ చిక్కిలు, బెల్లము, ఎండు ఖర్జూరాలు, దానిమ్మ పండ్లు, ఆకుకూరలు, మొలకెత్తిన విత్తనాలు, గుడ్లు, పాలు, బాలామృతం, తృణధాన్యాలు, ఐరన్ పోలిక్ మాత్రలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రీ స్కూల్ పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అన్నారు. పోషకాహార ప్రాముఖ్యతను



వివరిస్తూ గ్రామంలో ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కే బి విమల, అంగన్వాడి కార్యకర్తలు రజియా బేగం, ఫణి కుమారి, కృష్ణవేణి, ఖాజాబీ, హెల్పర్ రజిమున్నీసా, పలువురు గర్భిణి స్త్రీలు, డ్వాక్రా మహిళలు, ప్రీస్కూల్ పిల్లలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# టంగుటూరు ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో....

## విజయవాడ వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



టంగుటూరు, (శుభోదయం న్యూస్): విజయవాడ వరద బాధితుల సహాయార్థం, టంగుటూరులోని బిస్మిల్లా హిర్రహ్మా నిర్ర హీం మసీదు పెద్దలు మరియు స్థానికంగా ఉన్న మరో 4 మసీదులకు సంబంధించిన మత పెద్దల సమక్షంలో, సోమవారం పెద్ద సంఖ్యలో నిత్యవసర సరుకులు, వాటర్ బాటిళ్ల, బిస్కెట్ ప్యాకెట్లను ఆటో ద్వారా విజయవాడ వరద బాధితులకు పంపిణీ నిమిత్తం తరలించడం జరిగింది. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ అల్లా దయ అందరి మీద ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సహకరించిన టంగుటూరులోని ముస్లిం సోదరులకు సంబంధిత మసీదుల మత పెద్దలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## యారవ శ్రీనును నారా లోకేష్ కు

# పరిచయం చేసిన డాక్టర్ ఉగ్ర



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): ప్రకృతి విపత్తు సంభవించి విజయవాడ ను అతలాకుతలం చేసిన వరదలతో ఎందరో ప్రజలు నిరాశ్రయులయ్యారు. వరదలు సంభవించినప్పటి నుంచి ప్రతిరోజు అక్కడే ఉండి ఎప్పటికప్పుడు బాధితులకు ఆహారాన్ని అందజేస్తూ, వరద సమాచారాన్ని ముఖ్యమంత్రికి తెలియపరుస్తూ నిర్విరామంగా కృషిచేసిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, యారవ శ్రీనుతో కలిసి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ డాక్టర్ ఉగ్ర అందించిన సేవలు అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా యారవ శ్రీనును లోకేష్ కు పరిచయం చేస్తూ మా కనిగిరి కి కాబోయే ఏఎంసీ చైర్మన్ ఇతనే అని అన్నారు. యారవ శ్రీనుకు లోకేష్ ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు.

# అవాలతో కాళోజీ

# చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు

## తెలుగు భాషా మూల కారకులు కాళోజీ




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ప్రజాకవి, పద్మవిభూషన్ కాళోజీ 110వ జయంతిని పురస్కరించుకుని కాళోజీ నారాయణరావు చిత్రాన్ని అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా చిత్రించి సోమవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షుల, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూతెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి, తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షలను రగిలించిన ప్రజాకవి కాళోజీ అన్నారు.అక్షర రూపం దాల్చిన ఓ సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అంటూ చైతన్యాన్ని చిక్కగా చెప్పిన ప్రజాకవి కాళోజీ అన్నారు.పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అన్న కాళోజీ మాటలు మర్చిపోలేనివి అన్నారు. తెలుగు భాషా దినోత్సవ మూల కారకులు కాళోజి అన్నారు.

# విద్యార్థులకు ప్రత్యేక యోగా తరగతులు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): కొత్తగా ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో సిబిఐటిలో చేరిన విద్యార్థులకు ఇండక్షన్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు యోగా సెషన్స్ నిర్వహించారు. యోగా థెరపిస్ట్ మరియు ప్రణవ అథ యోగ స్థాపకుడు శ్రీ సిహెచ్ వీరన్న ఆధ్వరంలో యోగా యొక్క ప్రాముకృత మరియు



వివిధ ఆసనాలు గురుంచి వివరించారు. యోగా విద్యార్థులకు శారీరకంగా మరియు మానసికంగా అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది. యోగాను వారి దినచర్యలో చేర్చడం ద్వారా, విద్యార్థులు జీవితంలోని అన్ని రంగాలలో మెరుగైన శ్రేయస్సు, దృష్టి మరియు పనితీరుతో అభివృద్ధి చూపించవచ్చు. విద్యార్థులు ఎంతో శ్రద్ధతో యోగ ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమానికి సహ శిక్షకుడు ఎం సంజయ్, కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇంచార్జి డైరెక్టర్ డాక్టర్ జి రాజేశ్వరి, డాక్టర్ సాతులూరి రాజు మరియు ఇతర అధ్యాపకులు హాజరయ్యారు.

# కారు బైక్ ఢీ..ఒకరు మృతి



పాపన్నపేట, (శుభోదయం న్యూస్): కారు బైక్ ఢీకొని ఓయువకుడు మృతి చెందిన సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని ఎల్లాపూర్ శివారులో ఆదివారం చోటుచేసుకుంది.స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్,కుటుంబీకుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని చౌట్లపల్లి గ్రామానికి చీమల గణేష్ (28) ప్రైవేటు వాచ్ మెన్ గా పనిచేస్తున్నాడు.ఆదివారం సాయంత్రం లక్ష్మీనగర్ ఐసీఐసీఐ బ్యాంక్ వద్ద వాచ్ మెన్ విధులు నిర్వహించేందుకు ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో ఏడుపాయల కమాన్ వైపు నుండి మెదక్ వెళుతున్న కారు ఎల్లాపూర్ శివారులో ఎదురుగా ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం పై ఉన్న గణేష్ కింద పడి తీవ్ర గాయలయ్యాయు.స్థానికులు గమనించి వెంటనే పాపన్నపేట పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలిస్తుండగా అర్ధరాత్రి సమయంలో మార్గ మధ్యలో మృతి చెందాడు.మృతుడి తండ్రి సిద్దయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# తెలంగాణ సాయుధ

# పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి



ఖమ్మం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 9, (శుభోదయం న్యూస్): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11 నుంచి 17 వరకు జిల్లాలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ఈనెల 11న ఖమ్మల పాత బస్టాండ్ వద్ద గల గిరిప్రసాద్ విగ్రహం వద్ద నివాళులర్పించడం, చిమ్మపుడి, పాపటపల్లి గ్రామాల్లో కామ్రేడ్ రజబ్లీ విగ్రహం వద్ద నివాడులర్పించడం జరుగుతుందని పోటు ప్రసాద్ తెలిపారు. ఈనెల 13న ఖమ్మం రూరల్ మండలం యం.వెంకటాయపాలెం గ్రామంలో కామ్రేడ్ గంగవరపు శ్రీనివాసరావు విగ్రహం వద్ద నివాళులర్పించడం, తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణిలో కామ్రేడ్ చానా వెంకటేశ్వరరావు విగ్రహం వద్ద, నేలకొండపల్లిలో కామ్రేడ్ కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద, ముదిగొండ మండలం గోకినేపల్లిలో కామ్రేడ్ మచ్చా వీరయ్య, కామ్రేడ్ యర్రమనేని వెంకటనర్సయ్య స్థూపాల వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 14న చింతకాని మండలం పొద్దుటూరులో కామ్రేడ్ తాళ్లపల్లి రాములు విగ్రహం వద్ద ఇతర అమర వీరుల స్తూపాల వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు. బోనకల్ మండలం గోవిందాపురంలో బదుగురు అమర వీరుల స్తూపం వద్ద, చిరునోముల గ్రామంలో కామ్రేడ్ రావెళ్ల జానకి రామయ్య స్తూపం వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 18న బోనకల్ మండలం బ్రాహ్మణపల్లిలో అమర వీరుల స్తూపం వద్ద, మధిరలోని కామ్రేడ్ వాసిరెడ్డి వెంకటపతి స్తూపం వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 16న తనికెళ్లలో కామ్రేడ్ గడల సీతారామయ్య స్తూపం వద్ద, కొణిజర్ల మండలం కేంద్రంలో కామ్రేడ్ దొండపాటి వెంకటయ్య స్తూపం వద్ద నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 17న ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో తెలంగాణ సాయుధ పోరాట అమర వీరుల జిల్లా సభ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వారోత్సవాల్లో జిల్లా కార్యవర్గ సభ్యులు, సమితి సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, ఆయా ప్రాంతాలలోని నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పోటు ప్రసాద్ తెలిపారు.

# వినాయక ఉత్సవాల్లో

# నిబంధనలు పాటించాలి : ఎస్సై సందీప్ కుమార్



రేగొండ మండలం, (శుభోదయం న్యూస్):ఉమ్మడి రేగొండ మండలంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులు పోలీస్ నిబంధనలు పాటిస్తూ అనుమతులు తీసుకోవాలని స్థానిక ఎస్సై ఎన్ సందీప్ కుమార్ కోరారు. తొమ్మిది రోజులపాటు గ్రామాలలో వినాయక ఉత్సవాలు భక్తి శ్రద్ధ లతో గణేష్ నవ రాత్రులు ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు పోలీసు వారి సూచనలకు పాటించాలని ఎస్సై ఎన్ సందీప్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. రేగొండ ఉమ్మడి మండల కేంద్రంలోని మండలం పరిధిలో ఉన్నటువంటి యూత్ మరియు సంఘం లో ఉన్నటువంటి గణేష్ మండపాలు తిరుగుతూ ప్రతి ఒక్కరికి నియమ నిబంధనలు మరియు ఎలాంటి గొడవలు జరగకుండా జాగ్రత్త ఉండాలని సూచనలు ఇవ్వడం జరిగింది ఏలాంటి అలజడలు జరిగితే వెంటనే పోలీస్ శాఖ వారి డాయల్ 100 కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## సంగారెడ్డి జిల్లా సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ

# కార్యక్రమంలో పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి పట్టణంలో భారతీయ జనతా పార్టీ గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు 2024 ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ బసవపురం లక్ష్మీ నరసయ్య విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని దానిలో భాగంగానే మన తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నాడు రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారని దానిలో భాగంగానే నేడు సంగారెడ్డి జిల్లాలో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించడం జరిగిందని దేశవ్యాప్తంగా ఇప్పటివరకు కోటి పై బిజెపి సభ్యత్వం తీసుకున్నారని తెలంగాణలో నే సంగారెడ్డి జిల్లా అత్యధిక బిజెపి సభ్యత్వం చేయించాలని కార్యకర్తలకు నాయకులకు సూచించడం జరిగింది. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా అత్యధిక సభ్యత్వాన్ని ఇచ్చి ప్రధాని నరేంద్ర మోడీకి కానుక ఇవ్వాలని జిల్లా మొత్తం లక్ష పైన సభ్యత్వాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని కార్యకర్తలు అందరూ ప్రతి బూత్ స్థాయిలో వెళ్లి సభ్యత్వాన్ని చేయించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ బిజెపి యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలో రావాలంటే కార్యకర్తలు అందరూ కష్టపడి సభ్యత్వాన్ని పెంచి ప్రజల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక పాలన ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలని ఆమె సూచించడం జరిగింది బిజెపి సభ్యత్వం కోసం 8800 0024 మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరడం జరిగింది. అనంతరం బైపాస్ లోని రెవెన్యూ కాలనీ వెనుక వైపు గల గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వరద ద్వారా నీట మునిగిన ఇండ్లను పరిశీలించడం జరిగింది. వారికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని వారిని ఆదుకోవాలని ఆమె కోరడం జరిగింది. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి, అదిరి రవీందర్, ఎడ్ల రమేష్, మాజీ ఎమ్మెల్యే నారాయణఖేడ్ విజయపాల్ రెడ్డి, రాజేశ్వరరావు, దేశ్పాండే, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు, కులకర్ణి,మాణిక్రావ్, రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు మందులా నాగరాజ్, కసినివాసు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజు గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్,అసెంబ్లీ కన్వీనర్లు విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, పాపన్న, శ్రీనివాస్, శివంగుల నాగరాజ్, నర్సారెడ్డి,హనుమంత్ రెడ్డి, లింగం నరేన్ దేశ్పాండే, ప్రవీణ్, లవన్, సాయి రెడ్డి, మీనా గౌడ్, తేజస్విని, లక్ష్మి, ఇర్ల రాజు,వినోద్, రవిశంకర్, అజయ్ కుమార్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# సర్వ విఘ్నాలను తొలగించు గణనాథా



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): ఖైరతాబాద్ గణనాథుడు ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు, వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఖైరతాబాద్ లోని వినాయకుడిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వినాయకుడిగా ప్రాచుర్యం పొంది, కోరిన కోరికలు తీర్చే గణపతిగా వినాయక నవరాత్రులలో లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణనాథున్ని దర్శించుకుంటారని తెలిపారు. విఘ్నాధిపతి అయిన ఆ లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు, ఖైరతాబాద్ గణనాథుడి ఆశీస్సులతో



ప్రకృతి వైపరీత్యాలు తొలగి ఉభయ తెలుగు రాష్ట్రాలు సుఖశాంతులతో పరిఢవిల్లాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్, సభ్యులు వీణ, అమీన్పూర్ కౌన్సిలర్ కొల్లూర్ మల్లేష్,ముకేష్,రాజశేఖర్, వి నారాయణ రెడ్డి, అశోక్,ఖైరతాబాద్ యూత్ సభ్యులు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

### రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

## ఘనంగా జరిగిన వినాయక నిమజ్జనం



రామగుండం, సెప్టెంబర్09, (శుభోదయం న్యూస్): వినాయక చవితి సందర్భంగా పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల ప్రతిష్టించిన గణనాథుని పూజల అనంతరం



సోమవారం ఘనంగా నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా గోదావరిఖని లోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఉదయం నుంచి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్



సింగ్- మనాలి దంపతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో గణనాథుని ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు డోలు కళా బృందం ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే డప్పు వాయిస్తూ పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచారు. నిమజ్జన శోభయాత్రలో ఎమ్మెల్యే దంపతులు, పార్టీ శ్రేణులు డాన్సులు చేస్తూ ఎంజాయ్ చేశారు. గోదావరిఖని పట్టణ శివారు గోదావరి బ్రిడ్జి సమీపంలోని నదిలో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభగల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ గ్రామంలో సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



గోదావరిఖని టౌన్: సెప్టెంబర్09, (శుభోదయం న్యూస్): జనగామ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. సమస్యలు పరిష్కార మార్గాలు... రామగుండం కార్పొరేషన్ పరిధిలోని జనగామ గ్రామంలో ఈరోజు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. వర్షా కాలం కావడంతో గ్రామంలో ఉన్న సమస్యల గురించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు.



గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్స్, మంచినీటి సదుపాయం తదితర కనీస సదుపాయాల గురించి ఇంటింటికి వెళ్లి తెలుసుకున్నారు. ప్రధానంగా సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్పొరేషన్ తరపున శానిటేషన్ విధులను ఎప్పటికప్పుడు జరిగే విధంగా చూసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులున్నా నేరుగా తనను సంప్రదించాలన్నారు. గ్రామంలో పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సమస్యలు ఉంటే ఎలాంటి సంకోచం లేకుండా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు. అంతేకాకుండా జనగామ గ్రామాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## చర్చనీయాంశంగా ఆలయంలో మహిళా అఘోరీ



సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్09, (శుభోదయం న్యూస్):సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో ఒక మహిళా అఘోరి దర్శనం చేసుకోవ డం ఇప్పుడు చర్చనీయాం శంగా మారింది. గతంలో పురుష అఘోరాలు ఇక్కడకు వచ్చి స్వామి వారిని దర్శించుకొని వెళ్లేవారు. కానీ ఇటీవల ఓ మహిళ అఘోరి దిగంబ రంగా వచ్చి మల్లికార్జున స్వామి దర్శనం చేసుకో వడంతో.. ఆ ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.ఈ అఘోరాలు ఎక్కువగా కాశీలో కనబడతారు. అలాగే శైవ క్షేత్రాల దర్శనా నికి ఎక్కువగా వెళు తుం టారు. దానిలో భాగంగానే మహిళా అఘోరి ఆదివారం కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి రావడంపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.ఆలయ పరిసరాల్లో దిగంబర మహిళ అఘోరీ సంచరించడం భక్తులు, స్థాని కులు విస్మయం చెందారు. సాధారణంగా.. అఘోరాల గురించి వింటుంటాం. శివునిపై అపారమైన భక్తితో ఆ దిగంబరునికి తమ జీవితాన్ని అకింతం చేస్తుంటారు. బంధాలు, బంధుత్వాలను త్యజించి.. శివ నామ స్మరణలో లీనమైపోతుంటారు. కాశీలాంటి శైవక్షేత్రాల్లో లేదా హిమాలయాల్లో అఘోరాలు ఎక్కువగా కనిపిస్తుంటారు. ఒళ్లంతా విభూదితో.. రుద్రా క్ష మాలలతో.. జటాజూ టాలతో.. తపస్సులో నిమగ్నమై పోతుంటారు. వీరి జీవనశైలి కూడా సాధా రణ మనుషులకు భిన్నంగా ఉంటుంది. కొందరు అఘోరాలు ఒంటికి బట్టలు చుట్టుకుంటే.. మరికొందరు మాత్రం దిగంబరులుగానే ఉంటారు.ఇదంతా మనకు తెలిసిందే. కానీ.. అఘోరాల్లో మగవాళ్లే కాదు.. మహిళా అఘోరిలు కూడా ఉంటారన్నది.. ఇప్పు డు అసలు చర్చ..ఎక్కడో కాశీలోనో, హిమాలయా ల్లోనో ఉంటే.. అంతపెద్ద చర్చ కాదు కానీ.. ఓ మహిళా అఘోరి తెలంగా ణలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటైన కొమురవెల్లి మల్లన్న ఆలయం పరిసరాల్లో కనిపించటమే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## మాజీ ఎంపిటిసిని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్



ఎల్లారెడ్డి(శుభోదయం న్యూస్ ):-మండలంలోని దాల్ మల్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పట్టేం రామచందర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. సోమవారం ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పట్టేం రామచందర్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తో పాటు కాంగ్రెస్ నాయకులు,ఎల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ షాకవత్ అలీ, గఫర్ తదితరులు ఉన్నారు.

## రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు



రామగుండం: సెప్టెంబర్09, (శుభోదయం న్యూస్)ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి పురస్కరించుకొని సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సి



హెచ్. శ్రీకాంత్ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఆర్ ఐ శంకర్ రావు , సీనియర్ అకౌంటెంట్ రాజ్ కుమార్ , నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## అభయమివ్వు గణేశ అందరినీ చల్లంగా చూడు వినాయక

### మండపాలలో వెళ్లి గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న బిజెపి మండల ఉపాధ్యక్షుడు పూడూరి సుధాకర్

పటాన్చెరు: (శుభోదయం న్యూస్) జిన్నారం మండల పరిధిలోని గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా



ప్రారంభం అయ్యాయని ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి మండల ఉపాధ్యక్షుడు పూడూరి సుధాకర్ గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందర్నీ చల్లంగా చూడు వినాయక అంటూ ప్రార్థించారు అందరూ ఐక్యమత్యంగా ఉండి నవరాత్రులను వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో



నిర్వహిస్తుండటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు బిజెపి మండల ఉపాధ్యక్షుడు పూడూరి సుధాకర్ ని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపం సభ్యులుపాల్గొన్నారు.

## అండర్-14 రాష్ట్ర స్థాయి ఖో ఖో కు ఎల్లరెడ్డి గురుకుల విద్యార్థులు ఎన్నిక



కామారెడ్డి(శుభోదయం న్యూస్ ):-ఎల్లారెడ్డి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీకి అండర్ 14 విభాగంలో ఎన్నికయ్యారు. అని గురుకుల వ్యాయామ ఉపాద్యాయుడు నిఖిల్ తెలిపారు.వారి పాఠశాల నుండి ముఖేష్, ప్రత్యూష్



రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది. అందుకు గాను చాలా సంతోషం వ్యక్తం చేశారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు నిఖిల్, కళాశాల ఉపాధ్యాయ బృందం చాలా రోజుల నుండి శిక్షణ ఇస్తున్నటువంటి ఫిజికల్ డైరెక్టర్ లింగం క్రీడాకారులను అభినందించారు. అందరి సహకారం తో మరిన్ని ఆటల్లో పాల్గొని అవార్డులు పొందేలా ఎల్లారెడ్డి గురుకులకు మంచిపేరు తెచ్చేల విద్యార్థులను తీర్చి దిద్దుతున్నాం అని వారు తెలిపారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏలేరు రిజర్వాయర్ వరద ప్రాంతాల్లో పర్యటన



స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్) కాకినాడ: ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ సోమవారం మధ్యాహ్నం నుంచి కాకినాడ జిల్లాలోని ఏలేరు రిజర్వాయర్ వరద ప్రాంతాల్లో పర్యటించారు. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలులోని జగనన్న కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. శ్రీ పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడిన ముఖ్యాంశాలు.ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఎప్పటికప్పుడు కాకినాడ కలెక్టర్ శ్రీ షణ్మోహన్ సగిలితో మాట్లాడుతూనే ఉన్నాను. ముంపు ప్రభావిత ప్రాంతాలలో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశాను.సుద్ధగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎమ్మెల్యేగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతాను. గత ప్రభుత్వం జగనన్న కాలనీలు పేరుతో చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారు. ఆ తప్పులను కూటమి ప్రభుత్వంలో మేము సరి చేయాల్సిన అవసరం ఏర్పడింది. గొల్లప్రోలులోని జగనన్న కాలనీ స్థలాన్ని లోతట్టు ప్రాంతంలో కొనేశారు. రూ. 30 లక్షల ఎకరా భూమి మార్కెట్ ధరను రూ. 60 లక్షలు చెల్లించి కొన్నారు. ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సూచనలు ఇస్తున్నాం. ప్రజల బాధలు వెతలు స్వయంగా పరిశీలించేందుకే ఈ రోజు ఆరోగ్యం సరిగా లేకపోయినా క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చాను. గత ప్రభుత్వంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చింది. కష్టాల్లో ఉన్న పంచాయతీలను ఆదుకోవడం బాధ్యతగా తీసుకున్నాను.బుడమేరుకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా వంటి వ్యవస్థ కంటే ముందుగా ఆక్రమణలు చేసిన వారితో మాట్లాడాలి.బుడమేరు ఆక్రమణలు చాలా మంది తెలిసో తెలియకో చేసిన వారు ఉన్నారు. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారు. ముందుగా ఆక్రమణలు గుర్తించి అందరితో కలిసి కూర్చుని మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది అన్నది నా వ్యక్తిగత అభిప్రాయం.నదీ పరివాహక ప్రాంతాలు వాగు పరివాహక ప్రాంతాల్లో కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలి.అనుకోకుండా వచ్చిన భారీ వర్షాలతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రమంతటా ఈ వర్షాలున్నాయి. వరద విపత్తు నుంచి కోలుకోవడానికి విజయవాడకు కాస్త సమయం పట్టొచ్చు. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా వరదలు విపత్తులు వచ్చిన వేళ కోలుకోవడానికి సమయం పడుతుంది.వరద బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్లు పని చేస్తున్నారు. అధికారులను దగ్గరుండి అప్రమత్తం చేసి అలాగే వరద బాధితులకు సహాయం చేయడంలో ప్రభుత్వం చొరవ చూపింది.

## ద్విచక్ర వాహనాల సర్వీసింగ్ లేబర్ చార్జీలలో....
### 50% తగ్గింపు హామీ పట్ల
### జోనల్ అధ్యక్షుడు యం. రాజుబాబు హర్షం



విజయవాడ, (శుభోదయం న్యూస్): విజయవాడ నగరంలో వరద ముంపుకు చాలా కుటుంబాలు గురవడం ఎక్కువుగా ఆస్తి నష్టం ,వాహనాలు మరమ్మత్తులకు గురి కావడం చాలా బాధాకరమని వరద ముంపుకు గురైన కుటుంబాలకు ప్రతి ఒక్కరూ సహాయంగా నిలవాలని, ఆటోమొబైల్ రంగంలోని వాళ్ళు సామాజిక బాధ్యత గా ముందుకు రావాలని రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం. రాజుబాబు అన్నారు.స్థానిక బందరు రోడ్డులోని బెంజ్ సర్కిల్లో వరుణ్ బజాజ్ షోరూం నందు సోమవారం ఏపీ రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం రాజుబాబు, వరుణ్ గ్రూప్స్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి వీ సత్యనారాయణ కలిశారు. ఈ సందర్భంగా రాజుబాబు మాట్లాడుతూ వరద ముంపుకు గురైన ఎన్నో కుటుంబాలకు చెందిన వాహనాలు నీట మునిగాయని, ఆయా ద్విచక్ర వాహనాలకు సంబంధించి ఫ్రీ సర్వీసింగ్ చేపట్టాలని వరుణ్ గ్రూప్స్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పివి సత్యనారాయణ కోరారు. వరద బాధితులకు ప్రతి ఒక్కరు సహాయంగా నిలుస్తున్నారని అందులో భాగంగా రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల పక్షాన ఏపీ జేఏసీ చైర్మెన్, ఏపీ ఎన్జీజీఓస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె వి శివారెడ్డి నైతృత్యంలో ఏపీ జేఏసీ నాయకులు ఒకరోజు బేసిక్ పే సుమారు 120 కోట్ల రూపాయలను విరాళంగా ప్రకటించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అంగీకారాన్ని తెలపడం ఎంతో హర్షనీయమని ఆయన గుర్తుచేశారు.పీవీ సత్యనారాయణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వరుణ్ గ్రూప్స్ మాట్లాడుతూ విజయవాడలోని వరుణ్ గ్రూప్ సంబంధించిన చాలా ఉద్యోగుల కుటుంబాలు వరద ముంపునకు గురయ్యాయాన్ని వారందరినీ ఆర్థిక సహాయం అందించే విధంగా వరుణ్ బజాజ్ సంస్థ చూస్తుందని ఆయన అన్నారు. వరద బాధితుల సహాయార్థం ఇప్పటికే సీఎం సహాయ నిధికి రెండు కోట్ల రూపాయలను వరుణ్ బజాజ్ సంస్థ ద్వారా అందించడం జరిగిందని ఆయన తెలిపారు. వరదలో చిక్కుకుపోయిన ద్విచక్ర వాహనాలకు సంబంధించి సర్వీసింగ్ చేయు నిమిత్తం అయ్యే లేబర్ ఛార్జీలలో 50 శాతం వరకు తగ్గించి చేయుటకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. వరద నీటిలో ఎక్కువ రోజులు వాహనాలు ఉండటం వలన వాహనాల సంబంధించిన ఇంజిన్ సమస్యలు కూడా ఎక్కువగా ఉంటాయని వీటన్నిటికీ మరమ్మత్తులకు అయ్యే లేబర్ చార్జీలలో 50% వరకు తగ్గించి చేస్తామని ఆయన తెలిపారు.

## విజయవాడలోని 30వ డివిజన్ (బుడమేరు వాగు, మధ్యకట్ట ఈస్ట్) ముంపుకు గురైన ప్రాంతాలను...
### పరిశీలించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్..





ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):ఈరోజు మధ్యాహ్నం విజయవాడలోని 30వ డివిజన్ పరిధిలో వరదల వల్ల ముంపుకు గురైన ఇండ్లను ఐఏఎస్ లక్ష్మీషా మరియు అధికారులతో కలిసి పరిశీలించి నష్టపరిహారాన్ని గురించి నోట్ చేసుకొని, ముంపుకు గురైన ప్రజలకు ధైర్యం చెప్పి,అధికారులను వీలైనంత త్వరగా నష్టపరహారాన్ని అందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించిన కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్.

## అయ్యన్నకోట అంగన్వాడి కేంద్రంలో జరిగిన పోషకాహార మాసోత్సవాలు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): పామూరు మండలం అయ్యన్నకోట అంగన్వాడీ కేంద్రం నందు సెక్టార్ సూపర్వైజర్ గొల్ల పద్మజ అధ్యక్షతన పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహార ప్రాముఖ్యతపై గర్భిణీ స్త్రీలు, తల్లులు, కిషోర్ బాలికలు, గ్రామస్తులు అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే పోషక పదార్థాలను గర్భిణీ స్త్రీలు తల్లులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. చాలామంది గర్భిణులు బాలింతలు చిన్న పిల్లలు రక్తహీనకు గురవుతున్నారని అటువంటివారు వేరుశెనగ చిక్కిలు, బెల్లము, ఎండు ఖర్జూరాలు, దానిమ్మ పండ్లు, ఆకుకూరలు, మొలకెత్తిన విత్తనాలు, గుడ్లు, పాలు, బాలామృతం, తృణధాన్యాలు, ఐరన్ పోలిక్ మాత్రలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఫ్రీ స్కూల్ పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అన్నారు. పోషకాహార ప్రాముఖ్యతను వివరిస్తూ గ్రామంలో



ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం లక్ష్మీనారాయణ, అంగన్వాడి కార్యకర్తలు పి మల్లీశ్వరి, సౌభాగ్యం, అనిత ,వరమ్మ దొరసానమ్మ, శిరీష, పలువురు గర్భిణి స్త్రీలు, డ్వాక్రా మహిళలు, ప్రీస్కూల్ పిల్లలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితుల సహాయక చర్యల్లో పాల్గొన్న గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్



స్టేట్ బ్యూరో (శుభోదయం న్యూస్)విజయవాడ ఒకటో వార్డులో ఇటీవల వచ్చిన వరదల కారణంగా ఇబ్బందిపడిన కుటుంబాలను స్వయంగా కలిసి ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించి నష్టపోయిన ప్రతి కుటుంబ వివరాలను పొందుపరచాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అధికారులను సూచించారు.ఇంకా కొన్ని కాలనీలలో రోడ్లు ఇళ్ల మధ్యలో నీరు నిల్వ ఉండడంతో పెద్దపెద్ద మోటర్లను ఇంజన్లు పెట్టి నీరు తోడించే కార్యక్రమంలో పాల్గొన్నారు . మీరు నిల్వ ఉండటం వలన అంటు రోగాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు వివరించి అంటూ వ్యాధుల నివారణకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. బాధితులకు పాల ప్యాకెట్లు హల్దిరం ప్యాకెట్లు పంచిపెట్టారు . ఇనుమరేషన్ అధికారులకు వరదలు వచ్చిన ప్రతి ఇంటిని పరిశీలించి నష్టపోయిన ప్రతి అంశాన్ని నమోదు చేసి వారికి నష్ట పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క ఇంటిని విస్మరించరాదని అధికారులకు సూచించారు. ఈ సహాయక చర్యల్లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో పాటు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనంత రామ్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ లడ్డూ వేలం డబ్బుతో సమాజ సేవ



రెంటచింతల, (శుభోదయం న్యూస్): స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో పరమేశ్వరి యువ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా గణేష్ చతుర్థి వేడుకలు నిర్వహిస్తున్నారు. మండపంలో కొలువైన గణపయ్యను భక్తులు దర్శించుకుని స్వామి అనుగ్రహానికి పాత్రులవుతున్నారు. ప్రతి వినాయక మండపంలో లడ్డు వేలంపాట ఆనవాయితీగా వస్తోంది. నిష్టలతో పూజలు అందుకున్న లడ్డు తీసుకుంటే మంచి జరుగుతుందని,కోరిన కోరికలు నెరవేరుతాయన్నది భక్తుల నమ్మకం బలంగా ఉండటంవలన లడ్డు ప్రసాదానికి ఎంతో ప్రాముఖ్యత ఏర్పడింది.ఈ క్రమంలో ఆలయంలో నిర్వహించిన స్వామివారి లడ్డు ప్రసాదం వేలంపాటలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. వేలంపాటలో లడ్డూ ప్రసాదాన్ని రూ.71 వేలకు రెంటచింతలకు చెందిన కొలిశెట్టి సాంబశివరావు దక్కించుకున్నారు. లడ్డుతో పాటు భక్తునికి వెండి వస్తువు, రెండు గ్రాముల బంగారు వస్తువును పరమేశ్వరి యువ గణేష్ కమిటీ బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కట్టమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏదో ఒక కోరిక తలచుకుని వేలంపాటకు వచ్చినవారు వేలంపాటలో లడ్డు ప్రసాదం దక్కలేదని నిరాశ చెందకుండా ఆ డబ్బును నిస్వార్థంగా సేవలు అందించే స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న పథకాలకు విరాళంగా అందించాలన్నారు. వేలంపాటలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాలను కొనసాగిస్తే అనేకమందికి సహాయం చేసిన వాళ్ళు అవుతారన్నారు. మీరు చేసే సహాయానికి, సహాయం అందుకున్న వాళ్లు మిమ్మల్ని మనస్ఫూర్తిగా దీవిస్తారని, ఆ దీవెనలతో మీ కోరికలు నెరవేరతాయన్నారు.సమాజ సేవ తృప్తితో మీరు ఆదర్శంగా నిలవాలని కోరారు.

## ప్రకృతి విపత్తును సీఎం పరిపాలనా దక్షతతో అధిగమించారు

### కష్టకాలంలో ప్రజలకు అండగా, నిలబడి, సహాయ కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేయూత బలాన్నిస్తుంది

-ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య




నందిగామ, (శుభోదయం న్యూస్) : అధికార సంక్షోభం, వ్యవస్థల నిర్వీర్యం, వనరుల దోపిడీ గత వైసీపీ ప్రభుత్వం నుంచి వచ్చిందని ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో చంద్రబాబు పనిచేసిన తీరు అద్భుతంగా ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాటలను నందిగామ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గుర్తు చేశారు. ప్రకృతి విపత్తును ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షతతో అధిగమించారన్నారు. వరద వివిధ పంచాయతీలకు లక్ష చొప్పున విరాళం అందజేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై పెద్ద ఎత్తున ప్రశంసల వర్షం కురిపించారు. సోమవారం సాయంత్రం నందిగామ పట్టణం కమ్మ కళ్యాణ మండపంలో కూటమి నేతల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ, ఏపీ ప్రస్తుతమున్న విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మాని మరీ శ్రమించారన్నారు. ప్రజలను కష్టం నుంచి గట్టెక్కించేందుకు నిర్విరామంగా పని చేశారన్నారు. హుద్ హుద్ తుఫాన్ ను ఎదుర్కొన్న తీరును గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. కోటి చొప్పున ప్రకటించడం, అదేవిధంగా వరద ప్రభావంతో దెబ్బతిన్న ఏపీలోని 400 పంచాయతీలకు ఒక్కోదానికి రూ. లక్ష చొప్పున రూ.4కోట్ల సొంత నిధులను విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. నందిగామ నియోజకవర్గంలో వరద పీడిత పంచాయతీలకు మంజూరైన చెక్కులను కూటమినేతలతో కలిసి పంపిణీ చేశారు. నియోజకవర్గంలో అకాల వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న పంటలకు, ఇళ్లకు నష్టపరిహారం నమోదు కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారని అన్ని విధాల అందరిని ఆదుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేలంపాటలో ఆనందపేట గణేష్ లడ్డు రూ.7 లక్షల 10వేలు



రెంటచింతల, (శుభోదయం న్యూస్): వినాయక చవితి వేడుకల్లో భాగంగా స్థానిక ఆనందపేటలోని గణేష్ మండపంలో చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో స్వామివారి 80 కేజీల లడ్డు ప్రసాదానికి నిర్వాహకులు సోమవారం రాత్రి వేలంపాట నిర్వహించగా టీడీపీ నేత గొంటు ఆదిరెడ్డి రూ.7 లక్షల 10 వేలకు దక్కించుకున్నారు. లడ్డు విక్రయ వేలం పాటలో అనేకమంది భక్తులు పోటీ పడగా చివరకు ఆయన దక్కించుకోవడంతో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా అభిమానులు కళ్ళు మిరుమిట్లుగొలిపేలా బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

## జీఎస్టీ కౌన్సిల్ భేటీలో ఏపీ తరపున కీలక ప్రతిపాదనలు




జీఎస్టీ కౌన్సిల్ భేటీలో ఏపీ తరపున ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కొన్ని కీలక ప్రతిపాదనలు చేశారు. ఏపీకి లబ్ధి చేకూరేలా కొన్ని అంశాలపై జీఎస్టీ మినహాయింపులను ఆర్థిక మంత్రి కోరారు.వచ్చే జీఎస్టీ కౌన్సిల్ సమావేశాన్ని ఏపీలో నిర్వహించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్వాహకులకు ఏపీ ఆర్థిక మంత్రి ఆహ్వానం పలికారు.ఏపీ నుంచి పయ్యావుల ప్రతిపాదనలు ఇవే..:లిఏపీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్ సేవలపై ఉన్న జీఎస్టీని మినహాయించాలి.మద్యం తయారీలో వినియోగించే ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ ను జీఎస్టీ నుంచి మినహాయించి వ్యాట్ పరిధిలోకి తేవాలి.జీవిత, ఆరోగ్య బీమాలపై 15 శాతంగా ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలి.వృద్ధులు, మానసిక వికలాంగులకు జీవిత, ఆరోగ్య బీమాలపై ఉన్న జీఎస్టీ పన్నును మినహాయించాలి.ఎలక్ట్రిక్ వాహనాల విడి భాగాలపై ప్రస్తుతం 18 శాతంగా ఉన్న జీఎస్టీని 5 శాతానికి కుదించాలి.ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల పైనా జీఎస్టీని తగ్గించాలి.జీఎస్టీ చట్టం సెక్షన్ 16(4) ఉన్న ఇబ్బందులను తొలగించి.. ట్యాక్స్ పేయర్స్ ప్రయోజనాలను కాపాడాలి.విద్యా సంస్థలు, యూనివర్శిటీల్లో శాస్త్ర సాంకేతికతను ప్రోత్సహించేందుకు వచ్చే గ్రాంట్లపై జీఎస్టీ నుంచి మినహాయించాలి.

## ఏలేరు వరద పరిస్థితిపై అధికారులను అలర్ట్ చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



ఏలేరు రిజర్వేయర్ కు పై నుంచి వస్తున్న వరదపై జిల్లా పాలనా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రవాహం నిశితంగా పరిశీలిస్తూ ముంపు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారుల్ని ఆదేశించారు.సోమవారం పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలులోని ముంపు కాలనీని స్వయంగా పరిశీలించిన అనంతరం పవన్ కళ్యాణ్ జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేశారు.పంచాయతీరాజ్ డైరెక్టర్ కృష్ణతేజ ఆదివారం రాత్రి నుంచి కాకినాడ జిల్లాలో ఏలేరు రిజర్వాయర్ ముంపు ప్రాంతాలలో పర్యటించారు. ఆయన, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిస్థితిని వివరించారు. ఏలేరు రిజర్వాయర్ ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ప్రవాహంపై ఆరా తీశారు. ప్రస్తుతం రిజర్వాయర్ పరిస్థితి, ముంపు ప్రాంతాల్లో తీసుకున్న చర్యలను అధికారులు వివరించారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ “ ఏలేరు రిజర్వాయర్ పరిధిలోని గొర్రికండి, కోలంక, గొల్లప్రోలు గ్రామాలలకు ప్రాజెక్టు అవుట్ ఫ్లో 10 వేల క్యూసెక్కుల ప్రవాహం దాటితే ఇబ్బంది కలుగుతుంది. సుద్దగడ్డ అధిక ప్రవాహం తోడు కావడంతో గొల్లప్రోలులోని సూరంపేట వైపు కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. నియోజకవర్గం పరిధిలో లక్ష్మీపురం, సీతానగరం, మల్లవరం, రమణక్కపేట, గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఆయా ముంపు బాధితులకు అవసరం అయ్యే పునరావాస కేంద్రాలు, అలాగే సహాయక చర్యలు, నిత్యావసరాలు సిద్ధంగా ఉంచాలి. పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతానికి నియోజకవర్గంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పరిస్థితి అదుపులోకి వస్తుందని భావిస్తున్నా. అయితే పైనుంచి వర్షాలు అధికం అయితే ప్రాజెక్టులోకి ప్రవాహం పెరిగే అవకాశం ఉండటంతో నిరంతరం పర్యవేక్షణ జరిపేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలి” అన్నారు.

### నిత్యావసరాలు నిల్వలు

ఈ క్రమంలో నిత్యావసరాలు నిల్వలను అధికారులు వివరించారు. 2124 మెట్రిక్ టన్నుల బియ్యం, 202 మెట్రిక్ టన్నుల పంచదార, పామాయిల్ లీటర్, అర లీటర్ ప్యాకెట్లు 24 వేల ప్యాకెట్లు సిద్ధంగా ఉంచామన్నారు. విద్యుత్ అధికారులు సైతం ఎవరూ సెలవులు పెట్టకుండా విధుల్లో ఉండేలా, ఎక్కడ విద్యుత్ సరఫరా అంతరాయం వచ్చినా వెంటనే స్పందించేలా చర్యలు తీసుకున్నాము. తాగు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి క్లోరినేషన్ పూర్తిస్థాయిలో చేసిన తర్వాత గ్రామాల్లో రక్షిత మంచినీరు అందిస్తున్నామన్నారు. ఆర్మీ సిబ్బంది, ఎన్.డి.ఆర్.ఎఫ్., ఎస్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఫైర్ సర్వీస్, పోలీస్ సిబ్బంది పూర్తి సన్నద్ధతతో ఉన్నారని తెలిపారు. నిరంతరం వైద్యులు, నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉంటారనీ, గర్భిణులు, బాలింతలను సురక్షిత ప్రాంతాలకు తరలించి తగిన సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## ప్రకాశం బ్యారేజీని ఢీకొన్న బోట్లు వైకాపా నేతలవే..
# సీఎం చంద్రబాబుకు అధికారుల నివేదిక




అమరావతి: ప్రకాశం బ్యారేజీకి బోట్లు ఢీకొన్న ఘటనపై సీఎం చంద్రబాబుకు అధికారులు నివేదిక సమర్పించారు. ఈ సంఘటనలో కుట్ర కోణం ఉందని నివేదికలో వెల్లడించారు. ఢీకొన్న బోట్లు వైకాపా నేతలు.. కార్యకర్తలవని నిర్ధరించారు. వైకాపా ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, మాజీ ఎంపీ నందిగం సురేష్ అనుచరుల బోట్లుగా గుర్తించినట్లు నివేదికలో వెల్లడించారు. ఇసుక అక్రమ తవ్వకాలకు నందిగం సురేష్.. ఉషాద్రికి చెందిన బోట్లనే వినియోగించుకునే వారని చెప్పారు. బోట్ల రిజిస్ట్రేషన్ల నెంబర్ల ద్వారా యజమానులను గుర్తించామన్నారు. ప్రకాశం బ్యారేజీని ఢీకొన్న బోట్లను ఉషాద్రి, కర్రి నరసింహా స్వామి, గూడూరు నాగమల్లేశ్వరీలకు చెందినవిగా గుర్తించారు. ఉషాద్రికి చెందిన మూడు బోట్లను కలిపి కట్టడం వెనుక కుట్ర కోణం ఉందని చెప్పారు. సహజంగా మూడింటిని కలిపి కట్టరని నివేదికలో వ్యాఖ్యానించారు. వాటికి ఇనుప చైన్ల లంగరు వేయకుండా ప్లాస్టిక్ తాళ్లతో కట్టేసినట్లు పేర్కొన్నారు. తమ బోట్లతో పాటు సమీపంలోని మరో రెండింటిని కూడా కొట్టుకెళ్లేలా కుట్ర చేశారని తెలిపారు. సెప్టెంబర్ 2న తెల్లవాన 3 గంటల సమయంలో 5 బోట్లు ప్రకాశంరు జాము బ్యారేజీ గేట్లను ఢీ కొట్టినట్టు నివేదికలో స్పష్టం చేశారు. అవి గేట్లకు ఉండే కౌంటర్ వెయిట్‌లకు కాకుండా బ్యారేజీ పిల్లర్లను బలంగా ఢీకొడితే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండేదని తెలిపారు. మరోవైపు పోలీసులు నిందితుల కాల్ డేటాను విశ్లేషిస్తున్నారు.

## భారీ వర్ష సూచన.. ఉత్తర కోస్తాకు రెడ్ అలర్ట్ జారీ!



అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఏపీలోని ఉత్తర కోస్తా, గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లాలు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో వరుసగా రెండోరోజూ సోమవారం కూడా ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది.దీంతో భారీగా వరదనీరు పోటెత్తి రోడ్లు, పొలాలు నీట మునిగాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీరు కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.దీంతో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పోర్ట్ మెటియోలాజికల్ ఆఫీసుల పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.దీంతో విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. ముఖ్యంగా శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ కలెక్టర్లు అలర్ట్ అయ్యారు. మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లాలో భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపల్లి జిల్లాలోని తాండవ, కల్యాణపులోవ రిజర్వాయర్లు ప్రమాదకర స్థాయికి జలాశయం రెంచేరుకున్నాయి. దీంతో తాండవడే ప్రమాదం ఉండటంతో ఘాట్ రోడ్లను మూసివేశారు. అనకాప డు గేట్లను ఎత్తి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. చెరువులు పొంగి పొర్లడంతో ముందుజాగ్రత్త చర్యగా నర్సీపట్నం-తుని మధ్య రహదారిని అధికారులు మూసివేశారు. అటు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ ప్రకటించింది.

## హైదరాబాద్ సీపీగా బాధ్యతలు చేపట్టిన సీవి ఆనంద్



**హైదరాబాద్, :** హైదరాబాద్ సీపీగా సీవి ఆనంద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రెండోసారి హైదరాబాద్ సీపీగా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం వినాయక చవితి, మిలాద్ ఉన్ నబి పండుగలు ఉన్నాయి.. పండుగలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూస్తామని చెప్పారు. గతేడాది కూడా రెండు పండుగలు ఒకేసారి వచ్చాయి. అప్పుడు ప్రశాంతంగా జరిపాం. ప్రస్తుతం అన్ని రకాలుగా యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉందని చెప్పారు. పండుగ ఏర్పాట్లకు సంబంధించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది పార్ట్ ఆఫ్ పోలీసింగ్ గా కొనసాగుతుంది. ప్రజలు తప్పుగా అపార్థం చేసుకుంటున్నారని సీవీ ఆనంద్ అన్నారు. నగర వ్యాప్తంగా క్రిమినల్స్ పై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ పై సీరియస్ గా ఉందని, డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషి చేస్తామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకుంటానని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. సీవీ ఆనంద్ నగర సీపీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. సీవీ ఆనంద్ ఇంతకుముందు కూడా హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేశారు. 2021, డిసెంబర్ 24 నుంచి 2023 అక్టోబర్ 12 వరకు హైదరాబాద్ సీపీగా కొనసాగారు. అంతకుముందు ఆయన కేంద్ర సర్వీసుల్లో అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా సేవలు అందించారు. 2017లో రాష్ట్రపతి పోలీసు పతకంతో పాటు ఇన్నోవేటివ్ లీడర్‌షిప్ అవార్డు కూడా అందుకున్నారు.

## నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ఉధృతి..



నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతుంది. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ 24 గేట్లు ఎత్తి నీటిని దిగువలకు విడుదల చేస్తున్నారు అధికారులు. 20 గేట్లు 5 అడుగులు, 4 గేట్లు 10 అడుగుల మేర పైకి ఎత్తి 2,17,724 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు అధికారులు. ఇన్ ఫ్లో : 2,59,730 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో : 2,59,730 క్యూసెక్కులుగా కొనసాగుతుంది. ప్రస్తుత నీటి మట్టం: 588.50 అడుగులు కాగా.. పూర్తి స్థాయి నీటి మట్టం : 590.00 అడుగులుగా కొనసాగుతుంది. ప్రస్తుతం ప్రాజెక్టు లో నీటి నిల్వ : 307.5790 టీఎంసీలుగా కొనసాతుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం : 312 టీఎంసీలుగా ఉంది. సాగర్ గేట్ల ఎత్తివేయడంతో చూసేందుకు పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చి కృష్ణమ్మ అందాలను తిలకించారు. బుద్ధవనం, నాగార్జునకొండ మ్యూజియం, సమ్మక్క సారక్క, ప్రధాన ఆనకట్ట, శివాలయం ఘాట్, పవర్ హౌస్, ఉట్టిపిప్తల, అనుపు, కొత్త వంతెన, పాత వంతెన, ప్రధాన ద్వారాలు, కొత్త వంతెన తదితర ప్రాంతాలు పర్యాటకులతో కిక్కిరిసిపోయాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా మిడ్ మానేరు ప్రాజెక్టు నుంచి ఎల్‌ఎండికి నీటి వరద కొనసాగుతుంది. జలాశయం ఏడు గేట్ల ద్వారా 19900 క్యూసెక్కుల నీరును వదులుతున్న అధికారులు. అన్నపూర్ణ జలాశయానికి 6400 క్యూసెక్కులు కాగా.. మీడ్ మానేరుకు ఎస్సారెస్పీ నుంచి 13 వేలు, మానేరు మూల వాగు నుంచి 2617 క్యూసెక్కుల ఇన్ఫ్లో.. మిడ్ మానేరు ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 27.5 టీఎంసీలు (318 మీటర్లు) కాగా.. ప్రస్తుతం జలాశయంలో 23.11 టీఎంసీలు (316.20 మీటర్లు)గా కొనసాగుతుంది.


# వామ్మో మంకీపాక్స్!.. భారత్‌లో అనుమానిత కేసు


**వైరస్ ఉన్న దేశం నుంచి వచ్చిన యువకునిలో లక్షణాలు**

**ఆసుపత్రిలో ఐసోలేషన్‌లో ఉంచి చికిత్స**

**ఆందోళన అవసరం లేదు: కేంద్రం**

**ప్రపంచ దేశాలను వణికిస్తున్న ప్రాణాంతక మంకీపాక్స్ (ఎంపాక్స్) వైరస్ సెగ భారత్‌కూ తాకింది.**





మన దేశంలో తాజాగా 'అనుమానిత' ఎంపాక్స్ కేసు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఎంపాక్స్ వ్యాప్తి అధికంగా ఉన్న ఓ దేశం నుంచి వచ్చిన యువకుడిలో వైరస్ లక్షణాలను గుర్తించినట్లు ఆదివారం ప్రకటన విడుదల చేసింది. "బాధితుడిని ఆసుపత్రిలో చేర్చి ఐసోలేషన్‌లో ఉంచాం. అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. అతడితో కలిసి ప్రయాణించిన వ్యక్తులను గుర్తిస్తున్నాం. అతనికి నిజంగా ఎంపాక్స్ సోకిందీ లేనిదీ నిర్ధారించడానికి నమూనాలు సేకరించి పరీక్షిస్తున్నాం" అని పేర్కొంది. "ఇది అనుమానిత కేసే. ఇంకా నిర్ధారణ కాలేదు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు" అని తెలిపింది. వైరస్ విషయంలో ఏ పరిణామాలనైనా ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నట్లు వివరించింది.

### 99,176 కేసులు.. 208 మరణాలు

యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఇటీవల మంకీపాక్స్ వైరస్ కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దాంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ మంకీపాక్స్‌ను 'అంతర్జాతీయ ఆరోగ్య విపత్తు'గా ఆగస్టు 14న ప్రకటించింది. ఈ వైరస్ వ్యాప్తి 2022లో వెలుగులోకి వచ్చింది. ఇటీవల ఆఫ్రికాలో కొత్త రకం ఎంపాక్స్ పుట్టుకొచ్చినట్లు తేలింది. 2022 వైరస్ కంటే ఇది మరింత ప్రాణాంతకమని తేలింది. కొత్త వైరస్ లైంగిక సంబంధాల ద్వారా కూడా వ్యాప్తి చెందుతుందని నిపుణులు చెబుతున్నారు. 2022 నుంచి 2023 దాకా 116 దేశాల్లో 99,176 ఎంపాక్స్ కేసులు నమోదయ్యాయి. 208 మంది మరణించారు. 2024లో 15,600కు పైగా కేసులు నమోదయ్యాయి. 537 మంది మృతిచెందారు. 2022 నుంచి భారత్‌లో కనీసం 30 ఎంపాక్స్ కేసులు నమోదయ్యాయి. చివరిసారిగా ఈ మార్చి నెలలో ఒక కేసు బయటపడింది.

### ఏమిటీ ఎంపాక్స్?

1958లో తొలిసారిగా కోతుల్లో ఈ వైరస్‌ను కనుగొన్నారు. అందుకే దీనికి మంకీపాక్స్ పేరు స్థిరపడిపోయింది. అప్పట్లో పరిశోధన కోసం డెన్మార్క్‌కు తరలించిన కోతుల్లో కొత్త రకం వ్యాధి లక్షణాలు కనిపించడంతో ల్యాబ్ పరీక్షలు జరిపి ఈ వైరస్ ఉనికి కనిపెట్టారు. మనుషుల్లో దీన్ని 1970లో తొలిసారిగా గుర్తించారు. కాంగోలో తొమ్మిదేళ్ల బాలుడికి ఈ వైరస్ సోకింది. మనుషులు, చిట్టెలుకలకూ వైరస్ సోకుతుండటంతో ఎంపాక్స్ అనే పొట్టిపేరు ఖరారుచేశారు. దశాబ్దాల క్రితం లక్షలాది మందిని పొట్టనబెట్టుకున్న మశూచి కారక వైరస్, ఎంపాక్స్ ఒకే జాతికి చెందినవి. గోవులకు సోకే గో మశూచి, వసీనియా వంటి వ్యాధులను కల్గించే వైరస్ కూడా ఈ రకానిదే.

### ఇలా సోకుతుంది

అప్పటికే వైరస్ సోకిన మనుషులు లేదా జంతువులను తాకినా, వారితో దగ్గరగా గడిపినా వైరస్ సోకుతుంది. కుక్క లేదా ఇతరత్రా పెంపుడు జంతువులకు వైరస్ సోకితే అవి మనుషులను కరిచినా, తాకినా, వాటి లాలాజలం, రక్తం, ఇతర స్రావాలు అంటుకున్నా సోకుతుంది. చర్మంపై గాయాలు, శరీర స్రావాలు, తుమ్మినపుడు పడే తుంపర్లు, నోటి లాలాజలం ఇలా వైరస్‌కు ఆవాసయోగ్యమైన ప్రతి తడి ప్రాంతం నుంచీ సోకుతుంది. రోగి వాడిన దుస్తులు, వస్తువులను ముట్టుకున్నా, వాడినా, ముఖాన్ని ముఖంతో తాకినా, కరచాలనం చేసినా, ముద్దుపెట్టుకున్నా సోకొచ్చు. తల్లి నుంచి బిడ్డకు సంక్రమించవచ్చు.

### వ్యాధి లక్షణాలు ఏమిటీ?

ఎంపాక్స్ సోకితే చర్మం ఎర్రగా మారి పొక్కులొస్తాయి. సొన చేరి పొక్కులు ఇబ్బంది పెడతాయి. చర్మంపై దద్దుర్లతోపాటు జ్వరం, భరించలేని తలనొప్పి, కండరాల నొప్పి, వెన్ను నొప్పి వస్తాయి. 90 శాతం కేసుల్లో ముఖంపై, 75 శాతం కేసుల్లో అరచేతులు, పాదాల మీద, 30 శాతం కేసుల్లో జననాంగాల మీద పొక్కులొస్తాయి. నీటి బొడిపెలుగా పెద్దవై సొన చేరి ఎర్రగా, నల్లగా మారి పగులుతాయి. నీరసంగా ఉంటుంది. గొంతెండిపోతుంది.

### వ్యాక్సిన్ ఉందా?


స్వల్ప లక్షణాలు కనిపిస్తే వ్యాధి దానంతట అదే తగ్గిపోతుంది. ప్రస్తుతానికి ఎంపాక్స్‌కు నిర్దిష్టమైన చికిత్స విధానం, వ్యాక్సిన్ లేవు. మశూచికి వాడే టికోవిరమాట్ (టీపీఓఎక్స్ ఎక్స్) యాంటీ వైరల్‌నే దీనికీ వాడుతున్నారు. అమెరికాలో మశూచికి వాడే జెనియోస్ (ఇమ్వామ్యూన్, ఇంవానెక్స్) డ్రగ్స్‌నే 18 ఏళ్ల పై బడిన రోగులకు ఇస్తున్నారు. కోవిడ్ దెబ్బకు సంపన్న దేశాల్లో మాదిరిగా నివారణ చర్యలు, నిర్ధారణ పరీక్షల వంటివి లేక ఆఫ్రికా దేశాల్లో వైరస్ విజృంభిస్తోంది.

### అప్రమత్తంగా ఉండండి: కేంద్రం

పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల్లో ఎంపాక్స్ కేసులు పెరిగిపోతుండటంతో సరిహద్దులతోపాటు ఎయిర్‌పోర్టులు, ఓడరేవుల్లో అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సర్క్యులర్ జారీ చేసింది. ఎంపాక్స్ లక్షణాలు గుర్తించడానికి విదేశాల నుంచి వచ్చేవారికి పరీక్షలు నిర్వహించాలని సూచించింది. ఎంపాక్స్ సన్నద్ధతపై ప్రధాని ముఖ్య కార్యదర్శి పి.కె.మిశ్రా తాజాగా ఉన్నతస్థాయి సమీక్ష జరిపారు. ఈ కేసుల్లో సమర్థ చికిత్స కోసం ఆసుపత్రులను ఇప్పట్నుంచే సిద్ధం చేసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది.

# తిరిగొచ్చిన స్టార్‌లైనర్

## సునీత, విల్మోర్ లేకుండా ఖాళీగానే ఐఎస్ఎస్ నుంచి భూమికి




వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌తో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి(ఐఎస్ఎస్) వెళ్లిన స్టార్ లైనన్ స్పేస్‌క్రాఫ్ట్ ఒంటరిగానే తిరిగొచ్చింది. ఆరు గంటల ప్రయాణం తర్వాత స్థానిక కాలమానం ప్రకారం శనివారం ఉదయం 9.31 గంటలకు అమెరికాలో న్యూమెక్సికో ఎడారిలోని వైట్ శాండ్ స్పేస్ హార్బర్ సమీపంలో క్షేమంగా దిగింది. ఐఎస్ఎస్ నుంచి కేవలం 10 రోజుల్లో తిరిగి రావాల్సిన స్టార్ లైనర్ సాంకేతిక లోపాల వల్ల మూడు నెలలకు పైగా ఆలస్యంగా భూమిపై అడుగుపెట్టింది. స్టార్ లైనర్‌లో వెనక్కి రావాల్సిన సునీత, విల్మోర్ ఐఎస్ఎస్‌లోనే ఉండిపోయారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వారు భూమిపైకి తిరిగి వచ్చే అవకాశం ఉంది. అప్పటిదాకా ఐఎస్ఎస్‌లోనే ఉండి, అంతరిక్ష పరిశోధనల్లో పాలుపంచుకోనున్నారు. ప్రపంచ అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో వ్యోమగాములతో అంతరిక్షంలోకి వెళ్లి, ఒంటరిగా తిరిగివచ్చిన మొట్టమొదటి స్పేస్‌క్రాఫ్ట్‌గా స్టార్ లైనర్ రికార్డుకెక్కింది.

### ఏమిటీ స్టార్ లైనర్?

ప్రఖ్యాత బోయింగ్ సంస్థ అభివృద్ధి చేసిన తొలి అంతరిక్ష వాహక నౌక స్టార్ లైనర్. ఈ ఏడాది జూన్ 5వ తేదీన ప్రయోగాత్మకంగా ఇద్దరు వ్యోమగాములతో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపించారు. సునీతా విలియమ్స్, విల్‌మోర్ స్టార్ లైనర్‌లో ఐఎస్-ఎస్‌కు చేరుకున్నారు. ప్రయాణం మధ్యలో ఉండగానే సాంకేతిక లోపాలు తలెత్తాయి. ఇంజన్‌లోని కొన్ని థ్రస్టర్లు విఫలమయ్యాయి. హీలియం గ్యాస్ లీకైనట్లు గుర్తించారు. తాత్కాలిక మరమ్మత్తులతో స్టార్ లైనర్ ఐఎస్ఎస్‌తో అనుసంధానమైంది. వాస్తవానికి సునీతా విలియమ్స్, విల్‌మోర్ 8 రోజులపాటు అక్కడే ఉండి, ఇదే స్టార్‌లైనర్‌లో వెనక్కి తిరిగిరావాలి. మరమ్మత్తులు చేయడం సాధ్యం కాకపోవడంతో వారిని వెనక్కి తీసుకొచ్చే అవకాశం లేకుండాపోయింది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన 'డ్రాగన్' స్పేస్‌క్రాఫ్ట్‌లో వారిద్దరూ భూమిపైకి తిరిగి రానున్నారు. 'డ్రాగన్'లో నలుగురు వ్యోమగాములు ప్రయాణించడానికి వీలుంది. కానీ, ఇద్దరే ఐఎస్ఎస్‌కు వెళ్లనున్నారు. వచ్చేటప్పుడు సునీతా విలియమ్స్, విల్‌మోర్‌ను కూడా తీసుకురానున్నారు.

# జగమంతా దగా చేసినా



పెద్దగా ఏమీ మార్పు ఉండదు. తెల్లవారి టీకొట్టు దగ్గర పెద్దమనిషి ఎప్పటిలాగే న్యూస్‌పేపర్‌ని మడతపెట్టి చదువుతుంటాడు. పిల్లల్ని తీసుకెళ్లే స్కూల్‌బస్ వారిని గోలగోలగా మోసుకెళుతూ ఉంటుంది. సూర్యుడు ప్రసరింప చేస్తున్న ఎండ జామచెట్టుపై పడి కింద నీడను పరుస్తూ ఉంటుంది. చెరువులో నీళ్లు అదే నిమ్మళంతో ఉంటాయి. లీవులున్నా పెట్టలేని ఉద్యోగాల హాజరీకి అందరూ తయారవుతూ ఉంటారు. వారికై వంటగదుల్లో సాగే ఇల్లాళ్ల హడావిడి ఏమీ మారదు. ఢిల్లీలో తెల్లవారుతుంది. ముంబైలో తెల్లవారుతుంది. పాలకులు పట్టు పరుపుల మీద నుంచి లేచి పనుల్లో పడతారు. సకల మానవ జీవన వ్యాపారాలకు చీమైనా కుట్టదు. కబురు తెలిసిన కొందరు ఆత్మీయులు కూడా 'తొందరగా టిఫెను పెట్టు. తినేసి వెళతాను' అనే బయలుదేరుతారు. మీరు ఆత్మహత్య చేసుకుని మరణించారు. అది మీకూ మీ ఇంటికీ. మిగిలిన లోకానికి ఏంటట? ఆత్మహత్య చేసుకుని మరణించిన రైతుకు ఏ శిక్షా విధించలేక 'పోయి నీ కుటుంబం ఎలా ఉందో చూసిరా' అని పంపిస్తాడు దేవుడు- అదే శిక్షగా. చేసిన అప్పుకు ఎడ్లు జమ అయితే పొలంలో భార్యే ఎద్దులా కష్టపడుతూ ఉంటుంది. బడికెళ్లాల్సిన కూతురు తల్లికి సాయం చేస్తూ 'మా... అందుకే నిన్ను నాన్న తిడతాండె. చూడు... పడిన చోట నాలుగైదు ఇత్తనాలు పడినాయి. లేనిచోట్ల లేనే లేవు. ఇట్లేనా ఇత్తనమేసేది' అని తండ్రిని తలుచుకుంటూ ఆరిందాలా గద్దిస్తూ ఉంటుంది. భర్త గుర్తొచ్చిన తల్లి బొరుమని పొలంలో కూలబడుతుంది. గాలిరూపంలో ఉన్న రైతు అది చూసి ఎంత లబలబలాడినా ఏమొస్తుంది- ప్రాణమే వదులుకొని వచ్చేసినాక. బండి నారాయణ స్వామి కథ 'రంకె' ఇది. మొన్న హైదరాబాద్‌లో ఒక తండ్రి- చిన్న టీకొట్టు నడుపుకునే తండ్రి- స్కూలుకెళ్లకుండా హఠం చేస్తున్న పిల్లల్ని కొట్టి, ఎందుకు కొట్టానా అని తీవ్రమైన కలతతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇప్పుడా పిల్లలకు స్కూలుకు వెళ్లమని చెప్పే తండ్రి లేడు. స్కూల్ ఫీజు కట్టే తండ్రి లేడు. ఏ రాత్రో కొట్టు కట్టేసి ఇల్లు చేరి నిద్రపోతున్న పిల్లల్ని చూసి భార్యతో 'నిద్రపోయారా పిల్లలూ' అనడుగుతూ ప్రేమగా వారి తలను నిమిరే తండ్రి లేడు. ఖాళీ టీకొట్టు ఉంది. దాని ముందు ట్రాఫిక్కు ఏమెరగనట్టుగా ఉంది. ఇరుగు పొరుగు షాపులలో బేరాలు యథావిధిగా జరుగుతూనే ఉన్నాయి. అతడు లేడు. అతనికీ- ఇంటికీ.

మృత్యువుకు మోహగుణం ఉంటుంది. 'నా పరిష్వంగంలోకిరా విముక్తి సుఖం ఇస్తాను' అని పిలుస్తూ ఉంటుంది. అందుకోసం అది సముద్రంలోని నీలి కెరటాలకు మరింత నీలిమ ఇస్తుంది. నది ప్రవాహానికి మరింత చిక్కదనం ఇస్తుంది. దూకే వరకు బావినీళ్లను మెరుపు అద్దంలా మారుస్తుంది. పురుగుల మందుకు ఎంత రుచి ఇస్తుందో. ధగధగమని మండే మంటకు మంచుకంటే చల్లనైన గుణం ఉంటుందనే ప్రలోభం కలిగిస్తుంది. ఒక్క మృత్యువు. వేయి ఆకర్షణలు. కాని జీవితానికి వేయిన్నొక్కటి. ఆ ఒక్కటికై బతకాలి. 'మృత్యువా... నీవొక అందమైన కవితా పంక్తివి. నిను కలుస్తాననే వాగ్దానాన్ని మరువను' అంటాడు 'ఆనంద్' సినిమాలో రాజేష్ ఖన్నా. జీవితం అంటే ఏమిటి? చనిపోవడానికి ముందు దొరికే కాసింత సమయం. కేన్సర్ డయాగ్నసిస్ అయ్యి రెండు మూడు నెలల్లో పోతానని తెలిశాక ఆనంద్ ప్రతి నిమిషం జీవించడానికి ఉబలాటపడతాడు. తెలిసినవారినీ తెలియనివారినీ తన అభిమానంలో ముంచెత్తుతాడు. బతికేది కాసిన్ని రోజులే అయినా గాఢంగా ఎన్నటికీ మరువనంతగా ముద్రలేసి వెళతాడు. చావు ఎప్పుడో తెలిసిన అతడే, జబ్బు మనిషి అతడే అలా బతికితే ఇవాళ్టికి అంతా బాగున్న మనం ఎలా బతకాలి? అవునండీ. భార్యాభర్తల మధ్య కీచులాటలు వస్తాయి. డబ్బుల కటాకటీ ఉంటుంది. బాస్ నరకం చూపుతుంటాడు. స్నేహితులు ద్రోహం చేస్తారు. బంధువులు వంచిస్తారు. సొంత తోబుట్టువులు ఊహించని నొప్పి కలిగిస్తారు. అనారోగ్యాలు ఉంటాయి. పంటల్లో నష్టం వస్తుంది. అయితే? చనిపోవడమేనా? ఇవాళ్టిని ఇవాళ్టితో ముగించడమేనా? ఎవరు ఇచ్చారు ఈ హక్కు? ఎవరి ఆమోదంతో తీసుకున్నారు ఈ నిర్ణయం? 'ఆత్మహత్య మహాపాతకం' అంది హిందూ ధర్మం. 'ఏ ఆయుధంతో ఆత్మహత్య చేసుకున్నాడో అదే ఆయుధంతో పైన దండింపబడతాడు' అంది ఇస్లాం ధర్మం. బతికి ఉండగా బతకడానికి చేసిన అన్ని తప్పొప్పులకైనా కన్సిడరేషన్ ఉందిగాని ఆత్మహత్య చేసుకుంటే నేరుగా నరకానికే. చచ్చాక సుఖపడదామనుకునే వారికి పైన ఎన్ని చచ్చే చావులు ఉన్నాయో ఏం తెలుసు? దాని బదులు బతకొచ్చుగా హాయిగా? ఏమిటి... పరువు పోయిందా... చచ్చిపోతారా? మన పరువును ఎంచేంత పరువు ఈ సమాజానికి ఉందంటారా ఇప్పుడు? 'మనసు కాస్త కలత పడితే మందు ఇమ్మని మరణాన్ని అడగకు' అన్నాడు సిరివెన్నెల. సెప్టెంబర్ 10- ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం. అసలు ఈ పేరే సరి కాదు. దీనిని 'ప్రపంచ జీవన కాంక్షా దినోత్సవం' అని మార్చాలి. జీవనకాంక్ష... ఇదే కావాల్సింది. ఎవరూ కష్టాలకు మినహాయింపు కాదు. ఎవరినీ సవాళ్లు ఒదిలిపెట్టవు. ఉక్కిరిబిక్కిరి అయ్యే క్షణాల వాయిదాలవారీ పంపకమే జీవితం. ఇది అందరికీ తెలుసు. అందుకే అర్థంతరంగా మరణించిన వారికి గౌరవం లేదు. 'ఏం.. మేం బతకట్లేదా.. చచ్చేం సాధించాలి గనక' అనుకుంటారు. అందుకే ఓడినా సరే బతికి తీరాలి. సినారె అంటాడు- 'జగమంతా దగా చేసినా చివురంత ఆశను చూడు... గోరంత దీపం కొండంత వెలుగు... చివురంత ఆశ జగమంత వెలుగు'. ఏం మహాశయా... బతికేద్దామా? బతుకుదాం లేద్దూ!

## భారత రెజ్లర్ బజరంగ్ పునియాకు బెదిరింపులు



**న్యూఢిల్లీ,:** భారత స్టార్ రెజ్లర్ బజరంగ్ పునియా ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. అయితే.. బజరంగ్ పునియాకు తాజాగా బెదిరింపులు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీలో చేరిన రెండ్రోజుల వ్యవధిలోనే ఆయనకు వాట్సాప్ మెసేజ్‌ల రూపంలో బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. బెదిరింపులు వచ్చిన తర్వాత బజరంగ్ పునియా పోలీసులను ఆశ్రయించారు. సోనిపట్‌లోని బహల్‌ఘర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాంగ్రెస్ పార్టీని వీడాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని వాట్సాప్ మెసేజ్‌లో తనని హెచ్చరించారని బజరంగ్ పునియా తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇక అతని ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించారు. హర్యానాలో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా హస్తం పార్టీలో చేరారు. దాంతో.. ఆ రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా కనిపిస్తున్నాయి. గత శుక్రవారం మధ్యాహ్నం కాంగ్రెస్‌లో చేరారు. కేసీ వేణుగోపాల్ వీరిద్దరికీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని పలువురు కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత వినేశ్, బజరంగ్ పునియా ఇద్దరూ రైల్వే ఉన్న ఉద్యోగాలకు రాజీనామా చేశారు. హర్యానాలోని 90 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 5వ తేదీన ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత 8వ తేదీన ఎన్నికల ఫలితాలు వెల్లడి అవుతాయి.

## పార్టీ మార్పుపై మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు.. భలే అన్నారుగా!



**హైదరాబాద్, :** తెలంగాణ రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉండే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి.. పార్టీ మార్పుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు పాలనను మెచ్చుకున్నారు. "నేను కోరిన కోర్కెలు తీర్చిన ఆ వేంకటేశ్వరుడికి.. నడక మార్గం గుండా తిరుమలకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నా" అన్న రేవంత్ రెడ్డి.. "ఏపీలో చంద్రబాబు సువర్ణ పాలన ప్రారంభం అయ్యింది. 74 ఏళ్ల వయస్సులో చంద్రబాబు తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ సహాయక చర్యలు పరిశీలిస్తున్నారు. వరద నీటిలోనే 30 కిలోమీటర్లు పర్యటించి ప్రజలను కాపాడిన ఘనత చంద్రబాబుదే" అని మెచ్చుకున్నారు. ఇంకా మల్లారెడ్డి చంద్రబాబును అనేక రకాలుగా ప్రశంసించారు. "చంద్రబాబుకి ఉన్న అనుభవంతో పెద్ద ఎత్తున విపత్తు నుంచి ప్రజలను ఆదుకున్నారు. వర్షాలు తక్కువ అవ్వాలనీ, తెలంగాణ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించాను. రైతులు ఆత్మహత్య చేసుకోకూడదని కోరుకున్నాను" అని విలేఖరులకు తెలిపారు. అది సరే.. పార్టీ మారుతున్నారా? అని అడిగితే.. మల్లారెడ్డి వెంటనే స్పందించలేదు. మరి విలేఖరులు ఊరుకుంటారా.. వెంటపడి మరీ.. చెప్పండి అని అడిగారు. దాంతో ఆయన.. "నేను ఏ పార్టీలోకీ వెళ్లడం లేదు. అవసరం వస్తే చెప్తా" అని అన్నారు. తద్వారా పార్టీ మార్పుపై ఆయన ప్రస్తుతానికి ఏ నిర్ణయమూ తీసుకోలేదని అనుకోవచ్చు. అదే సమయంలో.. అవసరం వస్తే చెబుతా అని అనడం ద్వారా.. అవసరమైతే.. పార్టీ మారేందుకు కూడా ఆయన వెనకడుగు వేయరనే సంకేతాన్ని బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చినట్లైంది. మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీలోనే ఐదేళ్లూ ఉంటారన్న గ్యారెంటీ లేదు. ఎందుకంటే ఆయన రాజకీయ వేత్త మాత్రమే కాదు.. వ్యాపారవేత్త కూడా. సాధారణంగా వ్యాపారవేత్తలు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే, ఆ ప్రభుత్వానికి అనుకూలంగా మారిపోతుంటారు. మల్లా రెడ్డి కూడా అంతే. ఆయన కాంగ్రెస్‌ని ఏమీ అనకుండా సైలెంటుగా ఉన్నారు. అందువల్ల ఏ క్షణమైనా.. పార్టీ జంప్ అయ్యే ఛాన్స్ ఉంది. ఐతే.. ఇప్పుడు ఎమ్మెల్యేల అనర్హత అంశం కాకమీద ఉంది. ఇలాంటప్పుడు మల్లా రెడ్డి.. పార్టీ మారాలనుకుంటే, బీఆర్ఎస్‌కి రాజీనామా చేసి, మారడం మేలు. లేదంటే అనర్హత వేటు పడే ప్రమాదం ఉంటుంది. అందుకే ఆయన దాటవేసే ధోరణితో మాట్లాడారు. తెలంగాణ రాజకీయాల్లో మాత్రం మల్లారెడ్డి పార్టీ మారడం పక్కా అనే టాక్ వినిపిస్తోంది.

## ఇంటింటి సర్వేకి ఇతర జిల్లాల ఉద్యోగులు
## విజయవాడ వరదలపై చంద్రబాబు ఆర్డర్



**అమరావతి,:** భారీ వర్షాలు, వరదల కారణంగా విజయవాడ నగరం అతలాకుతలం అయ్యింది. విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే చేసి ఎంతెంత నష్టం జరిగింది అంటూ పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విజయవాడలోని వరద బాధిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే చెయ్యడానికి ఇతర జిల్లాల నుంచి రెవెన్యూ అధికారులు విజయవాడ చేరుకుంటున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి 19 మంది తహసిల్దార్లు, 42 మంది రెగ్యులర్ డిప్యూటీ తహసిల్దార్ల, 67 మంది రెవెన్యూ ఇన్స్ పెక్టర్లు, సీనియర్ అసిస్టెంట్లు, 64 మంది వీఆర్‌ఓలు, 18 మంది రీసర్వే డీటీలు విజయవాడ చేరుకున్నారు. సోమవారం ఉదయం విజయవాడ చేరుకున్న అనంతపురం జిల్లా రెవెన్యూ అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే చేయడానికి రంగంలోకి దిగారు. ఇంకా కొంత మంది అధికారులు సోమవారం మధ్యాహ్నం, సాయంత్రం విజయవాడ చేరుకునే అవకాశం ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన 210 మంది రెవెన్యూ ఉద్యోగులులు విజయవాడలో ఇంటింటి సర్వే చెయ్యాలని వారిని డిప్యూటేషన్ పై నియమిస్తూ కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ రెండు రోజుల క్రితం ఆదేశాలు జారీ చేశారు. విజయవాడలో వరద పీడిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే ఎలా చెయ్యాలి అని రెవెన్యూ సిబ్బందికి విజయవాడలో ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నారని రెవెన్యు శాఖ సీనియర్ అధికారులు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన రెవెన్యూ అధికారులు సుమారు ఐదు రోజుల పాటు విజయవాడలోని వరదపీడిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే చెయ్యనున్నారు. రెవెన్యూ శాఖతో పాటు విద్యుత్, ఎన్నికలు, భూసేకరణ, కలెక్టరేట్, ఆర్డీఓ కార్యాలయం, పౌరసరఫరాల కార్యాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులను విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటి సర్వే చెయ్యడానికి నియమిస్తున్నారని అధికారులు అంటున్నారు.

## ఆ ఎమ్మెల్యేల అనర్హతపై 4 వారాల్లో నిర్ణయం తీసుకోండి



హైదరాబరాద్: పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దీనిపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది. అనర్హత పిటిషన్ల ఫైల్‌ను స్పీకర్ ముందు ఉంచాలని అసెంబ్లీ సెక్రటరీని కోర్టు ఆదేశించింది. ఒక వేళ నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో విఫలమైతే, పిటిషన్‌లను పరిష్కరించే సమయంలో, కేసును సుమోటోగా పునఃప్రారంభిస్తామని కోర్టు పేర్కొంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలు వెంకటరావు తెల్లం, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై అనర్హత వేటు వేసేలా ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూనపాండు వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఆలేటి మహేశ్వర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ టికెట్‌పై ఎన్నికయ్యారు కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఫిరాయించారు. మూడు నెలల క్రితం స్పీకర్‌కు పిటిషన్ దాఖలు చేసినప్పటికీ, ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్య తీసుకోవడంలో స్పీకర్ జాప్యాన్ని విచారణ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది ఎత్తిచూపారు. ఇటువంటి జాప్యం వల్ల అధికార పార్టీకి బిఆర్ఎస్ నుండి మరిన్ని ఫిరాయింపులు జరిగే అవకాశం ఉందని వారు వాదించారు. ఈ కేసుపై హైకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం.. ఎమ్మెల్యేల ఫిరాయింపుపై 4 వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని హైకోర్టు ఆదేశించింది.

# సైబర్ నేరాలకు అడ్డుకట్ట లేదా?



హైదరాబాద్‌కు చెందిన ఓ బాధితుడు రూ. 8.6 కోట్లు మోసపోయిన సంఘటన మరువక ముందే హైదరాబాద్‌లో మరో భారీ మోసం బయటపడింది. సైబర్ నేరస్థులు ఓ వృద్ధుడి నుంచి ఏకం గా రూ.13.26 కోట్లను కొల్లగొట్టారు. ఆన్‌లైన్ స్టాక్ బ్రోకింగ్ చిట్కాల పేరిట వచ్చిన మెసేజ్ నమ్మి పెట్టుబడి పెట్టి చివరకు మోసపోయాడు. షేర్లలో పెట్టుబడికి మొదట లాభాలు చూపించిన మోసగాళ్లు. వాటిని ఉపసంహరించుకోడానికి అవకాశం కల్పించారు. దీంతో బాధితుడు సైబర్ నేరస్థులను పూర్తిగా నమ్మి ఏకంగా రూ.13.26 కోట్లను బదిలీ చేశాడు. ఆ తరువాత ఈ మోసాన్ని గ్రహించాడు. ఇదంతా కొంతమంది వ్యక్తుల కుమ్మక్కుతో ఒక నెట్‌వర్క్‌లా జరిగింది. అసోంలో భారీ ఆర్థిక కుంభకోణం జరిగింది. దిబ్రూఘర్‌కు చెందిన ఇద్దరు స్నేహితులు జల్సాలకు బానిసై ఈజీగా డబ్బు సంపాదించుకోడానికి అడ్డదారులు తొక్కారు. ట్రేడింగ్ స్కాం చేయాలని పథకం పన్నారు. 60 రోజుల్లోగా తమ పెట్టుబడులపై 30శాతం రాబడికి హామీ ఇస్తూ పెట్టుబడిదారులను ప్రలోభపెట్టారు. అసోం, అరుణాచల్‌ప్రదేశ్‌ల్లోని ప్రజల నుంచి రూ. 2,200 కోట్లు కాజేశారు. ఈ డబ్బుతో ఫార్మాస్యూటికల్స్, ప్రొడక్షన్, కన్‌స్ట్రక్షన్ కంపెనీల్లో ఒకరు పెట్టుబడి పెట్టగా, మరొకరు అస్సామీ సినిమాల్లో పెట్టుబడి పెట్టి విలాసవంతమైన జీవితాలను గడిపారు. చివరకు పోలీస్‌లకు చిక్కారు. ఇలాంటి సైబర్ నేరాలు దేశవ్యాప్తంగా ఎక్కడో ఒకచోట బయటపడుతున్నాయి. ఇప్పుడు ప్రతి ఒక్కరికీ మొబైల్ ఫోన్ అందుబాటులోకి రావడంతో సోషల్ మీడియాను ఆసరా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఇంటర్నెట్‌లో ముఖ్యమంత్రులు, మంత్రు లు, ప్రముఖుల పేర్లతో నకిలీ ఖాతాలు సృష్టించి డబ్బులు గుంజుతున్నారు. చాలావరకు ఈ నేరాలు సామాజిక మాధ్యమాల ద్వారానే జరుగుతుంటాయి. సోషల్ మీడియాలో ఏర్పడిన పరిచయాలు, కొన్ని ప్రకటనల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారు. సులువుగా తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చన్న దురాశే ఈ నేరాలకు దారి తీస్తోంది. సాధారణంగా మనకు తెలియని విషయం ఏదైనా ఉందంటే దానిపై ఆసక్తితో తెలిసిన వారి సూచనలు తీసుకుంటాం. ముఖ్యంగా పెట్టుబడి వంటి ఆర్థిక సంబంధిత విషయాలైతే కచ్చితంగా అనుభవం ఉన్న వారి సలహాలు తీసుకుంటాం. ఈ పరిస్థితినే సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. మనకు పెట్టుబడుల్లో సాయం చేస్తున్నట్లు నటించి మన సొమ్ము కాజేస్తున్నారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఉచిత స్టాక్ చిట్కాలు, సలహాలపై ప్రకటనలు విడుదల చేసి పెట్టుబడిదారులను ఆకర్షిస్తుంటారు. వివిధ క్లయింట్లు సంపాదించిన లాభాల తాలూకు నకిలీ స్క్రీన్ షాట్‌లను విడుదల చేసి నమ్మిస్తుంటారు. పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టడానికి ఆకర్షితులైతే ఆపరేటర్లు మొదట్లో డబ్బును మోసపూరిత వ్యక్తి తాలూకు బ్యాంకు ఖాతాకు బదిలీ చేస్తారు. ఈ విధంగా నమ్మించి తమ ప్రీమియం, విఐపి ఛానెళ్లకు సభ్యత్వాన్ని పొందాలని ఒత్తిడి చేస్తారు. తద్వారా మరిన్ని ఎక్కువ లాభాలు వస్తాయని హామీ ఇస్తుంటారు. బాధితులు ఒకసారి ప్రలోభాలకు గురైన తరువాత వారి బ్యాంకు ఖాతాల్లోకి పెద్ద మొత్తంలో నిధులను బదిలీ చేయాలని అడుగుతుంటారు. వెబ్‌సైట్‌లో ప్రదర్శించే నకిలీ లాభాలను ఉపసంహరించుకోడానికి పెట్టుబడిదారులు ప్రయత్నించినప్పుడు, ఉపసంహరణ ఎంపిక బ్లాక్ చేయడంతో వారు షాక్‌కు గురవుతారు. ఎంపికను అన్‌బ్లాక్ చేయడానికి స్కామ్‌స్టర్లు పన్నులు,పెనాల్టీలతో సహా వివిధ కారణాలను పేర్కొంటూ తదుపరి డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి చేస్తారు. భారీగా మొత్తాన్ని సేకరించిన తరువాత స్కామ్‌స్టర్లు అజ్ఞాతంలోకి వెళ్లిపోతుంటారు. అంతేకాదు సైబర్ నేరగాళ్లు బెదిరింపులు కూడా చేస్తుంటారు. మనీలాండరింగ్ కేసుకు సంబంధించి మీ బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ అయిందని, ఎఫ్ఐఆర్ కూడా నమోదైందని, వాట్సాప్‌లో హెచ్చరికలు జారీ చేస్తుంటారు. ఆ నేరంతో తనకెలాంటి సంబంధం లేదని చెప్పినా వినకుండా అదే పనిగా బెదిరిస్తుంటారు. తాజాగా సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ పేరునే ఉపయోగించి తాను సిజెఐని అని క్యాబ్ కోసం తనకు రూ. 500 పంపాలని హెచ్చరిస్తూ మెసేజ్ కూడా వచ్చింది. ఈ విధంగా వివిధ రకాలుగా ఈ ఆన్‌లైన్ సైబర్ క్రైమ్ నేరాలు సాగుతున్నాయి. ఇలాంటి కేసులు పెరిగిపోతుండడంతో హైదరాబాద్‌లోని క్రైమ్స్ అండ్ సిట్ అధికారులు కొన్ని హెచ్చరికలను చేశారు. 'మార్కెట్ రెగ్యులేటరీ సెబీలో రిజిస్టర్ చేసినవి కాకుండా తెలియని అప్లికేషన్లలో స్టాక్ మార్కెట్ చేయవద్దు. అలాగే అవతలి వ్యక్తుల మాటలను నమ్మి వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు డబ్బును బదిలీ చేయరాదు. మోసగాళ్లు అందించే సందేహాస్పదమైన రాబడిని నమ్మవద్దు. మీ డిమ్యాట్ ఖాతా ఆధారాలను తెలియని వ్యక్తులతో పంచుకోవద్దు. గూగుల్ ప్లేస్టోర్ లేదా వారి స్వంత వెబ్‌సైట్‌ల నుండి డౌన్‌లోడ్ చేసేటప్పుడు అప్లికేషన్ల ప్రామాణికత నిర్ధారించుకోవాలి' అని క్రైమ్ విభాగం హెచ్చరికలు చేసింది. ఈ విషయంలో సెబీ యంత్రాంగం ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టడం చాలా అవసరం.

# భూతాపం.. ఓ సముద్రానికి శాపమైంది!



అరల్ సముద్రం ఎండిపోవడం వల్ల ఆ ప్రాంతంలో దుమ్ము, ఉప్పు తుఫానుల సంఖ్య బాగా పెరిగింది. ఈ ప్రాంతంలో ఏటా పది పెద్ద దుమ్ము తుఫానులు సంభవిస్తున్నాయని, వాటిలో ఎక్కువ భాగం ఏప్రిల్, జులై నెలల మధ్య సంభవిస్తున్నాయని ఉపగ్రహ చిత్రాలు వెల్లడించాయి. మానవ విధ్వంసంలో భాగంగా అదృశ్యమైన అరల్ సముద్రం చరిత్ర మనకు ఒక పాఠం చెబుతుంది. మనం ప్రకృతిని అతిగా వినియోగించుకుంటే, దాని ఫలితాలు చాలా తీవ్రంగా ఉంటాయి. నిత్యజీవితంలో ఎన్నో వింతలు జరుగుతుంటాయి. వాటిలో కొన్ని అందరినీ ఆశ్చర్యపరుస్తాయి, కొన్ని సంఘటనలు మిమ్మల్ని ఆలోచింపజేస్తాయి. నేను చెప్పబోయేది మనందరినీ ఆశ్చర్యపరిచే, ఆలోచింపజేసే అలాంటి ఒక సంఘటన. సహజంగా చెరువులు, నదులు ఎండిపోవడాన్ని మనం కొన్నిసార్లు వింటాం లేదా చూస్తాం. కానీ సముద్రం ఎండిపోవడం గురించి ఎప్పుడైనా విన్నారా? లేదు కదా? కానీ ఇది ముమ్మాటికీ నిజం. ఒకప్పుడు ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద అంతర్గత నీటివనరు, పెద్ద ఉప్పునీటి సరస్సు అయిన అరల్ సముద్రం నేడు కనుమరుగైంది అనే విషయం అందరినీ ఆలోచింపజేస్తుంది. కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్ మధ్య ఉన్న అరల్ సముద్రం 26,300 చదరపు మైళ్ల విస్తీర్ణంలో ఉవ్వెత్తున ఎగిసిపడే అలలతో నిత్యం చేపలతో కళకళలాడుతూ ఆర్థిక వ్యవస్థకు ఎన్నుదన్నుగా నిలిచింది. అలాంటి సముద్రం గ్లోబల్ వార్మింగ్, అభివృద్ధి ప్రతికూల ప్రభావాల కారణంగా ఈ సరస్సు 1960 నుండి తగ్గిపోతూ 2010 నాటికి పూర్తిగా ఆవిరైందని పరిశోధకులు కనుగొన్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగిన సంగతి మనందరికీ తెలిసిందే. 1960లో అరల్ సముద్రం ఉపరితలం సముద్రమట్టానికి 175 అడుగుల (53 మీ) ఎత్తులో ఉంది. సుమారుగా 26,300 చదరపు మైళ్ళు (68,000 చదరపు కిమీ) విస్తీర్ణంలో ఉంది. అరల్ సముద్రం ఉత్తరం నుండి దక్షిణానికి 270 మైళ్ళు (435 కిమీ), తూర్పు నుండి పడమరకు 180 మైళ్ళు (290 కిమీ) ఉంది. అరల్ సముద్రం అదృశ్యం కావడానికి ప్రధాన కారణం సోవియట్ యూనియన్ ఆర్థిక విధానాలు సిర్ దర్యా, అము దర్యా నదుల నీటిని సాగునీటి ప్రాజెక్టుల కోసం, వ్యవసాయ అవసరాల కోసం మళ్లించడం వలన అరల్ సముద్రం నీటిమట్టం క్రమపద్ధతిలో భారీగా తగ్గింది. ఈ రెండు నదులు అరల్ సముద్రానికి ప్రధాన నీటివనరులు. అందువల్ల నదుల నుండి నీరు రాకపోవడంతో సముద్రం ఎండిపోవడానికి ప్రధాన కారణం. సోవియట్ ప్రభుత్వం ప్రస్తుతం ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, తుర్క్‌మెనిస్తాన్ మధ్య ఆసియాలోని ఇతర ప్రాంతాలలో పెద్ద ఎకరాల పచ్చిక బయళ్లను లేదా సాగు చేసిన భూములను అము దర్యా, సిర్ దర్యా, వాటి ఉపనదుల జలాలను ఉపయోగించడం ద్వారా సాగునీటి వ్యవసాయ భూములుగా మార్చింది. 1980ల చివరి నాటికి సరస్సు 1960కి ముందు ఉన్న దాని పరిమాణంలో సగానికి పైగా కోల్పోయింది. ఫలితంగా సరస్సులోని ఉప్పు, ఖనిజాలు మరింత కేంద్రీకృతమయ్యాయి. సముద్రంలో నీరులేని కారణంగా ఇరు రాష్ట్రాలు తీవ్రనీటి సమస్యను ఎదుర్కొన్నాయి. నీటి సమస్యను పరిష్కరించేందుకు 1994లో కజకిస్తాన్, తుర్క్‌మెనిస్తాన్, ఉజ్బెకిస్తాన్, కిర్గిస్తాన్, తజికిస్థాన్‌లతో కలిపి అరల్ సముద్రాన్ని రక్షించే ప్రయత్నాలను చేపట్టినప్పటికీ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోయారు. అరల్ సముద్రం నీటిమట్టం 2006, 2009 నాటికి నాలుగైదు వంతులు తగ్గింది. సముద్రం ఉత్తరభాగాన్ని రక్షించడానికి ప్రపంచ బ్యాంకు, కోక్- అరల్ డ్యామ్ నిర్మాణానికి సిర్ దర్యా వెంబడి ప్రాజెక్టుల ద్వారా నిధులు సమకూర్చబడ్డాయి. అయితే, దక్షిణ భాగం-, తూర్పు, పశ్చిమ లోబ్‌లు కానీ ముఖ్యంగా తూర్పు-ఉత్తరం -కొంత నీటి ప్రవాహం ఉన్నప్పటికీ, కుంచించుకుపోతూనే ఉంది. 2010 తర్వాత చాలా కాలం పాటు తూర్పు లోబ్ పూర్తిగా ఎండిపోయింది.అరల్ సముద్రం ఎండిపోవడంతో మత్స్య సంపద, వాటిపై ఆధారపడిన వర్గాలు కుప్పకూలాయి. పెరుగుతున్న ఉప్పునీరు ఎరువులు, పురుగుమందులతో కలుషితమైంది. వ్యవసాయ రసాయనాలతో కలుషితమైన, బహిర్గతమైన సరస్సు అడుగుభాగం నుండి వీచే దుమ్ము ప్రజారోగ్యానికి ప్రమాదంగా మారింది. సముద్రాలు, వాటి లోపల సరికొత్త ప్రపంచాన్ని కలిగి ఉన్నాయి. లోతైన సముద్రంలో ఉండే జీవులు చాలా అరుదు, అందంగా ఉంటాయి. కానీ అరల్ సముద్రం ఎండిపోవడం వల్ల చమత్కారమైన సముద్ర జీవులు నష్టపోయాయి. సముద్రం ఎండిపోవడానికి గల కారణాన్ని తెలుసుకోవడానికి శాస్త్రవేత్తలు ప్రయత్నించారు, వారు చాలా ఆశ్చర్యపోయారు. ఇది ఒకప్పుడు ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద సరస్సు. ప్రధానంగా మంచు కరగడం, సుదూర పర్వతాల నుండి కురిసే అవపాతం కారణంగా, అరల్ సముద్రం విస్తృతమైన మత్స్యకార సంఘాలకు, కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్‌లోని చాలా శుష్క ప్రాంతంలోని సమశీతోష్ణ ఒయాసిస్‌కు మద్దతు ఇచ్చింది. కానీ 1950లు, 60లలో సోవియట్ యూనియన్ ప్రభుత్వం ఈ ప్రాంతంలోని రెండు ప్రధాన నదులైన సిర్ దర్యా, అము దర్యాలను మళ్లించే ప్రాజెక్టులను ప్రారంభించింది. అప్పటి నుండి అరల్ సముద్రం నెమ్మదిగా కనుమరుగవుతోంది.

# మోడీ పాలనలో పెరిగిన నిరుద్యోగం!



భారతదేశం అన్నిరంగాల్లో అభివృద్ధి శరవేగంగా పరుగులు పెడుతూ ఉందని, ప్రపంచంలో అతిపెద్ద ఐదవ ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలో ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏర్పడనుందని, ఉపాధి పెరిగి నిరుద్యోగం, పేదరికం తగ్గిందని మోడీ ప్రభుత్వ ప్రచారం ఎంత బూటకమో దేశంలో పెరిగిన నిరుద్యోగం, తగ్గిన ఉపాధిని గమనిస్తే తెలుస్తుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐఎల్ఓ) భారతదేశ ఉపాధి నివేదికను 2024న విడుదల చేసింది. 20002024 వరకు నిర్వహించిన సర్వేల ద్వారా భారత ప్రభుత్వ, రిజర్వు బ్యాంకు లెక్కలను, జాతీయ నమూనా సర్వేను, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ సర్వేలను ఉపయోగించి ఈ నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 2022లో ఉత్పత్తిలో శ్రామికుల వినియోగం (ఎల్ఎఫ్‌పిఆర్) 59.8 శాతంగా ఉంటే భారత దేశం 55.2 శాతంగా ఉంది. భారతదేశం పని చేయగల వయస్సు (15 నుంచి 59 సం) జనాభా 2011లో 59 శాతం ఉండగా, 2022 నాటికి 63 శాతానికి పెరిగింది. శ్రామికశక్తి పెరుగుదలకు అనుగుణంగా ఉపాధి లభించటం లేదు. కొద్ది మందికే పని దొరికిందని నివేదిక తెలిపింది. స్వయం ఉపాధి గణాంకాల విభాగం విడుదల చేసిన జులై 2022 నుంచి జులై 2023 వరకు మోడీ ప్రభుత్వంలో అత్యంత వినాశకర ఉపాధి తీరు వెల్లడైంది. దేశం మొత్తం ఉపాధిలో 58% స్వయం ఉపాధి పొందుతున్నారు. 2017 -18లో వీరు 52% మాత్రమే ఉన్నారు. దీన్ని గమనిస్తే ప్రభుత్వం కల్పించే ఉపాధి లేక ప్రజలు స్వయం ఉపాధిని ఆశ్రయించటం ఎక్కువైంది. స్వయం ఉపాధి పొందుతున్నవారు చిన్నవ్యాపారులు, చేతి వృత్తిదారులే. ఆర్థిక వేత్త సంతోష్ మెహ్రొత్రా చెప్పిన దాని ప్రకారం స్వయం ఉపాధి కార్మికుల సంఖ్య 2017- 18లో 4 కోట్ల మంది ఉండగా, 2022-23 నాటికి 9 కోట్ల, 50 లక్షలకు పెరిగింది. 92 దేశాలు అనుసరిస్తున్న అంతర్జాతీయ కార్మిక సంస్థ సూచించిన పద్ధతి ప్రకారం జీతం చెల్లించని ఇలాంటి వారిని ఉపాధి పొందిన కార్మికులుగా పరిగణించటం లేదు. దీన్ని గమనిస్తే ఉపాధి కల్పనలో ఎంతగా మోడీ ప్రభుత్వ వైఫల్యం చెందింది తెలుస్తుంది. దేశంలో వ్యవసాయ రంగం ద్వారానే ఇప్పటికీ ఎక్కువగా ఉపాధి దొరుకుతుంది. నేషనల్ శాంపిల్ సర్వే ( ఎన్ఎస్ఎస్) నివేదిక 38వ రౌండ్ (9183) నివేదిక ప్రకారం 77% గ్రామీణ కుటుంబాలు జీవనోపాధి కొనసాగించడానికి వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నాయి. 201819కి సంబంధించిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే తాజా నివేదిక ప్రకారం వ్యవసాయంపై గ్రామీణ కుటుంబాలు ఆధారపడటం 53 శాతానికి తగ్గింది. జాతీయ జిడిపిలో వ్యవసాయ రంగం వాటా 43% నుంచి 16 శాతానికి తగ్గింది. అందుకు కారణం సేద్యపు ఖర్చులు పెరగడం, పంటలకు న్యాయమైన గిట్టుబాటు ధరలు లభించకపోవటం, వ్యవసాయం వల్ల వచ్చే ఆదాయం చాలకపోవటం, అప్పుల పాలు కావడం వల్ల రైతులు వేరే ఉపాధి చూసుకోవటం కారణంగా ఉంది. ఇదే క్రమంలో గమనించాల్సిన అంశం ఒకటుంది. అది మహిళల వ్యవసాయ ఉపాధి రేటు ఇప్పటికీ 82 నుండి 72 శాతానికి మాత్రమే తగ్గింది. వ్యవసాయ పనులైన నాట్లు, కోత, కలుపుతీయటం, విత్తనాలు వేయడం మొదలైన పనుల్లో మహిళల పాత్ర ఎక్కువగా ఇప్పటికీ ఉంది. మహిళల ఉపాధి కూడా కొద్ది మేర తగ్గడానికి కొన్ని ప్రాంతాల్లో యంత్రాల వినియోగంతోపాటు ప్రకృతి సృష్టిస్తున్న కరవు, వరదలు కూడా వ్యవసాయ రంగంలో ఉపాధి తగ్గడానికి కారణం. వీటిని గమనించినప్పుడు గ్రామీణ ఉపాధికి వ్యవసాయమే ప్రధానంగా ఉండి అత్యధిక గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నది. మరో ముఖ్యమైన విషయం కూడా గమనించాల్సిన అవసరం ఉంది. 2000 నుంచి 2012 వరకు వ్యవసాయంలో ఉపాధి పొందే వారి వాటా స్వల్పంగా తగ్గినా, కోవిడ్ కాలంలో వ్యవసాయ రంగమే ఎక్కువ ఉపాధి కల్పించింది. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం పట్టణాలకు, నగరాలకు వలసలు వెళ్లిన పేదలు కోవిడ్ వలన ఉపాధి కోల్పోయి తిరిగి గ్రామీణ ప్రాంతాలకు వచ్చినప్పుడు వారిని వ్యవసాయ రంగం ఆదుకున్న వాస్తవాన్ని గ్రహిస్తే వ్యవసాయ రంగ ప్రాముఖ్యత తెలుస్తుంది. ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ మరియు అంతర్జాతీయ కార్మిక సంస్థ సంయుక్తంగా రూపొందించిన ఇండియా ఎంప్లాయ్ మెంట్ రిపోర్టు 2024 ప్రకారం భారతదేశ శ్రామిక జనాభా 2011లో 61%గా ఉంటే, 2024లో 64 శాతంగా ఉంది. యువత ఉపాధి 37 శాతం క్షీణించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) తాజా వివరాల ప్రకారం మే 2024లో నిరుద్యోగం 7 శాతం కాగా, జూన్ 2024లో 9.2% కి పెరిగింది. కన్స్యూమర్ పిరమిడ్స్ హౌస్ హెూల్ సర్వే ప్రకారం జూన్ 2024లో మహిళా నిరుద్యోగం 18 శాతానికి చేరింది. ఇది జాతీయ సగటుకన్నా ఎక్కువ. 2023లో మహిళా నిరుద్యోగం 15 శాతంగా ఉంది. కార్మిక శక్తి వినియోగం 2024 మేలో 40.8% ఉంటే, జూన్‌లో 41.4 శాతానికి పెరిగింది. పట్టణ నిరుద్యోగం మే 2024లో 6.3 శాతం ఉంటే, జూన్‌లో 8.9 శాతానికి పెరిగింది. భారతదేశ ఉపాధి నివేదిక 2024 ప్రకారం నిరుద్యోగ శ్రామిక శక్తిలో దాదాపు 83% యువత ఉన్నది. మొత్తం నిరుద్యోగ యువతలో మాధ్యమిక లేక ఉన్నత విద్య పూర్తిచేసిన యువకుల వాటా 2000 సంవత్సరంలో 32.2% ఉంటే 2022లో 65.7% కి పెరిగింది. మోడీ ప్రభుత్వం ఉద్యోగ కల్పన కల్పించ పోగా ఉన్న ఉద్యోగాల్లో కూడా తగ్గించింది. ఫలితంగా నిరుద్యోగం పెరుగుతూ ఉంది. దేశం మొత్తంమీద ఉన్న 389 ప్రభుత్వ రంగ సంస్థల్లో 2014లో 16.9 లక్షల ఉద్యోగాలు ఉండగా, 2022లో ఈ సంఖ్య 14.6 లక్షలకు తగ్గింది. ఒక్క బిఎస్ఎన్ఎల్ లోనే గత 9 సంవత్సరాల్లో లక్షా 81వేల మందిని ఇంటికి పంపింది. ఈ విధంగా మోడీ ప్రభుత్వ పాలనలో ఉపాధి తగ్గి నిరుద్యోగం పెరిగింది.